రైతులకు ఇబ్బంది లేకుండా పాలకవర్గం పనిచేయాలి

- అవగాహన లేని ప్రతిపక్షాల మాటలు పట్టించుకోవద్దు
- మార్కెట్ కమిటీ చైర్మెన్ ప్రమాణ స్వీకారంలో ఎమ్మెల్యే గండ్ర, ఎంపీ దయాకర్






నవతెలంగాణ-గణపురం

రైతులకు ఇబ్బంది జరగకుండా మార్కెట్ కమిటీ పాలకవర్గం పనిచేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ ఎంపీ పసునూటి దయాకర్, వరంగల్ రూరల్ జెడ్పీ చైర్పర్సన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అన్నారు. ఆదివారం గణపురం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ సమీపంలో భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, పాలక వర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వారు హాజరై ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్కెట్ కమిటీ చైర్మన్ రాష్ట్రంలో రైతులందరు సంతోషంగా ఉన్నారని, అవగాహన లేకనే ప్రతిపక్ష నాయకులు లేని పోని మాటలు మాట్లాడుతున్నారన్నారు. రైతులకు మేలుచేసే అవకాశం వచ్చిందని అందరూ బాగా పనిచేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక రైతులు ఆనందంగా ఉన్నారని, రైతులకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన ఘనత బీఆరెస్ ప్రభుత్వానిదని అన్నారు. మార్కెట్ కమిటీ పాలక వర్గం రైతులకు తోడుగా ఉండాలని సూచించారు. అసలు ప్రతిపక్ష నాయకులు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు ఎమ్మెల్యే. కేసీఆర్ హయాంలో తెలంగాణ ఎంతో అభివద్ధి చెందిందన్నారు. అసత్య ప్రచారాలతో ప్రతిపక్ష నాయకులు పబ్బం గడుపుకుంటున్నారన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ లో అధికార పార్టీ మళ్ళీ గెలుస్తుందన్నారు. నూతన పాలక వర్గానికి ఎమ్మెల్యే గండ్ర దంపతులు శుభాకాంక్షలు తెలిపి శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు నారగాని దేవేందర్ గౌడ్ నడిపెల్లి మధుసూదన్ రావు ఎంపీటీసీలు మోటాపోతుల శివశంకర్ గౌడ్ మంద అశోక్ రెడ్డి చెన్నూరి రమాదేవి మధుకర్ సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ భూపాలపల్లి చైర్మన్ వెంకట సిద్ధు రాణి నాయకులు మోతే కరుణాకర్ రెడ్డి ఉపసర్పంచ్ అశోక్ గాజర్ల చింటూ తదితరులు పాల్గొన్నారు.

పాలకవర్గానికి సన్మానం



భూపాలపల్లి వ్యవసాయ శాఖ మార్కెట్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన పోలుసాని లక్ష్మీనరసింహారావు ను పాలకవర్గ వివిధ నాయకులు ప్రజా ప్రతినిధులు ఆర్.ఎం.పి యూనియన్ మండల అధ్యక్షుడు కూతురు రమణ జిల్లా చైర్మన్ లక్ష్మీనారాయణ జిల్లా నాయకులు రమేష్ ఆధ్వర్యంలో సన్మానించారు.



తస్లీమా సేవలు చిరస్మరణీయం

- ములుగు ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ - ములుగు

ఉద్యోగిగా,సమాజ సేవకురాలిగా సబ్ రిజిస్ట్రార్ తస్లీమా సేవలు చిరస్మరణీయమని ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. ములుగు ప్రాంతంలో 13 ఏండ్లు సుదీర్ఘకాలంగా బాధ్యతలు నిర్వర్తించిన తస్లీమా ఇటీవల మహబూబాబాద్‌కు బదిలీ అయింది. ఆదివారం తస్లీమాను ఎమ్మెల్యే సీతక్క, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మహిళలు, శ్రేయోభిలాషులు, అభిమానులు, ఆత్మీయులు ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథిగా ఉద్యోగులకు బదిలీలు సహజమని, ఎక్కడ ఆకలి కేకలు వినిపించిన అయిన వారికి దూరమై ఎవరు కంట కన్నీరు పెట్టిన ఆమె అక్కడ ప్రత్యక్షమవుతారని అన్నారు. ఉద్యోగరీత్యా ఎక్కడికి వెళ్ళినా సేవలను ఈ ప్రాంతంలో కొనసాగించాలని ఆకాంక్షించారు. అనంతరం తస్లీమా మాట్లాడుతూ ఉద్యోగరీత్యా అధికారిగా దూరమైనా.. ఈ ప్రాంత వాసిగా ఆత్మీయుల మధ్యలోనే ఉంటానని అన్నారు. సర్వర్ చారిటబుల్ ట్రస్ట్, ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవలు నిరంతరం కొనసాగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాదం ప్రవీణ్, జిల్లా ఐకాస చైర్మన్ ముంజాల భిక్షపతి, విజయ్ కుమార్, గొల్లపల్లి రాజేందర్, చాంద్ పాషా, రవి చందర్, మహేష్, ప్రతాప్ రెడ్డి, వెంకన్న, మంజుల, సారోజన, లక్ష్మి, పాషా, తదితరులు పాల్గొన్నారు.



10/10 జీపీఏ సాధ్యమే

- ఐటీడీఏ ఏటీడీఓ దేశి రామ్

నవతెలంగాణ-గోవిందరావుపేట

విద్యార్థులు ప్రణాళికబద్ధంగా చదివితే 10/10 జీపీఏ సాధ్యమేనని ఐటీడీఏ ఏటీడీఓ దేశి రామ్ అన్నారు. ఆదివారం మండలంలోని లక్ష్మీపురం పంచాయతీ పరిధి ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను సందర్శించి 10వతరగతి విద్యార్థులతో సమావేశమయ్యారు. విద్యార్థులు ప్రభుత్వ సౌకర్యాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనారోగ్యానికి గురికాకుండా ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేయించుకుని నిరంతరం 10/10 జీపీఏ కోసం శ్రమించాలని సూచించారు. విద్యార్థులకు ఏ లోపం రాకుండా అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ వార్డెన్ బాలుకు సూచించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



ఆర్టీసీ బస్టాండ్ లో....

- సుదపాయాలు కరువు !
- మూత్రశాలలు, మరుగుదొడ్లు లేక ప్రయాణీకుల ఇక్కట్లు

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సదుపాయాలు లేక ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర సమయంలో పురుషులకు మరుగుదొడ్లు, మూత్రశాలలు లేక వారు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం. అయితే బస్టాండ్ ఆవరణలో పురుషులకు ఏర్పాటుచేసిన మరుగుదొడ్లు, మూత్రశాలలు శిథిలావస్థకు చేరుకోవడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వాటిని అధికారులు కూల్చివేశారు. నేటికీ నెలరోజులు కావస్తున్నా నూతన నిర్మాణం చేపట్టలేదు. కనీసం తాత్కాలిక మరుగుదొడ్లు కూడా ఏర్పాటు చేయలేదు. ప్రయాణికులతో పాటు జిల్లా కేంద్రానికి నిత్యం వివిధ పనుల మీద వచ్చే ప్రజలు సైతం ఆర్టీసీ మరుగుదొడ్లను ఉపయోగించుకుంటారు. అయితే అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడంతో అవస్థలు పడుతున్నారు. ఇదే విషయమై ఆర్టీసీ కంట్రోలర్‌తో ప్రజలు గొడవపడుతున్న ఘటనలూ లేకపోలేదు. వెంటనే నూతన మరుగుదొడ్ల నిర్మాణం వేగవంతంగా చేపట్టి తాత్కాలిక మరుగుదొడ్లు, మూత్రశాలలు ఏర్పాటు చేయాలని ప్రజలు, ప్రయాణికులు ఆర్టీసీ అధికారులను వేడుకుంటున్నారు. ఇదే విషయమై ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జై భాస్కర్‌ను వివరణ కోరగా నూతన నిర్మాణం కోసం రూ.11 లక్షల 60 వేలు మంజూరయ్యాయని త్వరితగతిన పనులు పూర్తి చేసేందుకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. నూతన నిర్మాణం పూర్తయ్యే వరకు తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేసేందుకు సైతం ఆలోచిస్తున్నామని వివరించారు.

ఎన్నికల పోలింగ్ స్టేషన్‌ను ఆర్డీఓ పరిశీలన

నవతెలంగాణ-గణపురం



గణపురం మండల కేంద్రంలోని విలేజ్ పోలింగ్ స్టేషన్‌ను ఆదివారం భూపాలపల్లి ఆర్డీవో రమాదేవి పరిశీలించారు. మండలంలోని 17 గ్రామ పంచాయతీలలో కొత్త ఓటర్ నమోదు కార్యక్రమం జరుగుతుండగా వాటిని పరిశీలించారు. ఓటరు నమోదు ఏవిధంగా చేస్తున్నారని తహసిల్దార్ సతీష్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. ఓటర్ నమోదు ను వేగవంతంగా పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సతీష్ కుమార్, ఎంఆర్ ఐ దేవేందర్, రహముద్దిన్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను ఖతం చేయండి.. బీజేపీని బొంద పెట్టండి

- రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



నవతెలంగాణ-పాలకుర్తి

కాంగ్రెస్ పార్టీని ఖతం చేయండి... బీజేపీని బొంద పెట్టండి... ఆ రెండు పార్టీల వల్లే దేశం రాష్ట్రం వెనుకబాటుకు గురైందని, కేసీఆర్ వచ్చాకే తెలంగాణ సస్యశ్యామలమైందని రాష్ట్ర పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఆదివారం జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గంలో తండాబాట కార్యక్రమాన్ని చేపట్టారు. పాలకుర్తి మండలంలోని హట్యాతండా, భీక్యానాయక్ పెద్ద తండా, టీఎస్‌కె తండా, పెద్ద తండా(కొండాపురం)లో విస్తృతంగా పర్యటించారు. ఆయా తండాల్లో ఒక్కో భవనానికి రూ.20లక్షల చొప్పున చేపట్టిన నూతన పంచాయతీ భవనాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా లంబాడా మహిళల కోరిక మేరకు బోనమెత్తి, వారితో కలిసి వారి సంప్రదాయ లంబాడా నృత్యాన్ని చేశారు. అనంతరం తండా గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి దయాకర్‌రావు మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టి అమలు చేస్తున్న అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలుతో ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయని అన్నారు. భూములకు విలువలు వచ్చాయని, రైతులు బాగుపడ్డారని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. ఆ రెండు పార్టీలు గ్రామాలకు వస్తే తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. అన్నదమ్ముల్లా కలిసి వున్న ఎస్టీల్లో వర్గీకరణ చిచ్చు పెట్టడానికి కాంగ్రెస్ కుట్రపన్నుతోందని అన్నారు. రైతుల నడ్డి విరవడానికి 3 గంటల కరెంటు చాలంటోందని, 24 గంటల కరెంటు కావాలా? 3 గంటల కరెంటు కావాలా? 3 పంటల బీఆర్ఎస్ కావాలా? ప్రజలు తేల్చుకోవాలని సూచించారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా పంచాయతీ అధికారి రంగాచారి, ఎంపీపీ నల్ల నాగిరెడ్డి జెడ్పిటిసి పుస్కూరి శ్రీనివాసరావు, సర్పంచులు గుగులోతు వాలునాయక్, ధరావత్ బాలు నాయక్, లౌడియా శాంతి, కొడకండ్ల వ్యవసాయ మాజీ మార్కెట్ డైరెక్టర్ లౌడియా దేవా నాయక్, పార్టీ నాయకులు పోశాల వెంకన్న గౌడ్, ధారావత్ యాకుబ్, సురేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



గుడుంబా స్థావరాలపై దాడులు

- 66 లీటర్ల గుడుంబా స్వాధీనం
- 3400 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం

నవతెలంగాణ-మంగపేట

ప్రభుత్వ నిషేధిత గుడుంబాను విక్రయిస్తున్నారనే పక్కా సమాచారం మేరకు ఆదివారం మండలంలోని కమలాపురం టిడిపి కాలనీలో దాడులు జరిపి 66 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకోవడంతో పాటు, 3400 లీటర్ల బెల్లం పానకంను ధ్వంసం చెందినట్లు ఏటూరునాగారం సీఐ మండల రాజు, మంగపేట ఎస్సై జి రవికుమార్ తెలిపారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కమలాపురం టీడీపీ కాలనీలో గుడుంబా తయారీ, విక్రయాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయన్న సమాచారం మేరకు ఏటూరునాగారం సీఐ ఆధ్వర్యంలో మంగపేట పోలీసులు, సీఆర్‌పీఎఫ్ బలగాలతో టీడీపీ కాలనీలో దాడులు జరిపి గుడుంబా తయారీ, విక్రయదారులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. గుడుంబా మహమ్మారి వలన కుటుంబాలు వీధిన పడుతున్నాయని ప్రభుత్వం గుడుంబా విక్రయాలను నిషేదించినప్పటికి కొంతమంది ఉపాధిగా మార్చుకుని ప్రభుత్వ నిబంధనలను పట్టించుకోకుండా ప్రజల జీవితాలతో చేలాగాటమాడుతున్నారని అన్నారు. ఈ పద్ధతిని మార్చుకుని పరివర్తన చెందాలని, ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలను ఉపయోగించుకుని ఉపాధి అవకాశాలను మెరుగు పరుచుకోవాలని సూచించారు. గుడుంబా విక్రయాలకు పాల్పడితే చట్ట రీత్యా కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు

అభివృద్ధిపై చర్చకు సిద్ధం... : చీఫ్‌విప్ దాస్యం

నవతెలంగాణ- హన్మకొండ



వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో తెలంగాణ ఆవిర్భవించిన తర్వాత జరిగిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమా.. అని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ సవాల్ విసిరారు. ఆదివారం హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కార్యకర్తలు తన ఆత్మీయులని అన్నారు. కెసిఆర్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించిన తరుణంలో బీఆర్ఎస్ శ్రేణులతోపాటు అనేక సంఘాల నాయకులు, ఉద్యోగులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, పార్టీలకతీతంగా తన గెలుపునకు కృషి చేస్తానని చెప్పారని అన్నారు. ప్రతి నెలా సమావేశం నిర్వహిస్తున్నామని, ఇప్పుడు నిర్వహించిన సమావేశం దీనికి భిన్నంగా ఉందని తెలిపారు. ఎన్నికలకు ఇంకో మూడు నెలల సమయం మాత్రమే ఉందని, ఖచ్చితంగా గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. కష్టకాలంలో కలిసికట్టుగా పని చేసినప్పుడే విజయం తథ్యమన్నారు. స్థానిక ఎన్నికల్లో కొందరికి అవకాశం రాలేదని, కొందరికి నామినేటెడ్ పదవి వచ్చినవారు, రానివారు ఉన్నారని వారికోసం తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. అందరి సహకారంతో తాను మళ్లీ గెలవబోతున్నానని అన్నారు. ప్రతిపక్షాలు విమర్శించడానికి అవకాశం లేదని, అభివృద్ధి విషయంలో చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. 2014 కంటే ముందు రోడ్ల పరిస్థితి మట్టి,కంకర రోడ్లు ఉండేవని, ఇప్పుడు ప్రతి కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించామని అన్నారు. ఒకప్పుడు నాలుగు పార్కులు ఉంటే ఇపుపడు 66 పార్కులు ఉన్నాయని తెలిపారు. వంద రోజులపాటు అందరూ కష్టపడి పని చేయాలని కోరారు. సోషల్ మీడియా ద్వారా అబద్ధాలు ప్రచారం చేసే ప్రతిపక్షాలకు ధీటుగా ప్రతి విమర్శలు చేయాలని అన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు భౌతిక దాడులకు సైతం సిద్ధపడి క్యాంపు కార్యాలయం పై దాడి చేయడం సిగ్గు చేటన్నారు. తాము సహనం కోల్పోతే మేమెంటో చెబుతామని హెచ్చరించారు. డివిజన్ల వారిగా అందరూ ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకోవాలని, ఎన్నికల్లో సైతం ఇన్చార్జులు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని అన్నారు. ఎలాంటి పనులు చేయాలో తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. నేడు విష్ణు ప్రియ గార్డెన్స్‌లో జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. 1వ తేదీ నుండి అందరూ నియోజకవర్గంలోని అన్ని కాలనీలలో పర్యటించి అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మెన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, కుడా చైర్మెన్ సంగం రెడ్డి సుందర్ రాజ్‌యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ అజీజ్ ఖాన్, కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, మైనారిటీ కమిషన్ సభ్యుడు దర్శన్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల ఏజెన్సీల విధానాన్ని రద్దు చేయాలి

- తెలంగాణ రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

తెలంగాణ రాష్ట్రంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగులను బలి తీసుకుంటున్న ఏజెన్సీ వ్యవస్థను తక్షణమే రద్దుచేసి, వారికి సమాన పనికి సమాన జీతాలు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ డిమాండ్ చేసింది. ఆదివారం హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ఆడిటోరియంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఆత్మగౌరవ సభ నిర్వహించారు. ప్రతి జిల్లా కేంద్రంగా జిల్లా స్థాయి ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనాలు రాబోయే ఆదివారాలలో నిర్వహిస్తామని జేఏసీ తెలిపింది. ఈ సభా వేదికగా లక్షమందితో కూడిన తెలంగాణ రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగులతో మహాగర్జన సభను హైదరాబాద్ మహానగరంలో సెప్టెంబర్‌లో నిర్వహిస్తామని పిలుపునిచ్చింది. తెలంగాణ ఉద్యమం నుండి మొదలుకొని నేటి బంగారు తెలంగాణ వరకు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ప్రముఖ భూమిక పోషించారని, వారి సమస్యలు పరిష్కరించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. వారి కుటుంబాలకు భద్రత కల్పిస్తూ 2020 పీఆర్సీ బకాయిలు ఇచ్చి 2023 పీఆర్సీ కూడా అమలు చేయాలని కోరారు. మూడు సంవత్సరాల కాల పరిమితి పూర్తయిన వారిని రెగ్యులర్ చేయాలని అలాగే హెల్త్ కార్డులు మంజూరు చేయాలని అన్నారు. మరణించిన ఔట్సోర్సింగ్ ఉద్యోగుల కుటుంబాలకు రూ.5 లక్షల ఆర్థిక సహాయంతోపాటు వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా జేఏసీ కమిటీ సభ్యులు వులి లక్ష్మయ్య, డి శ్రీధర్, కే సంతోష్, జె వినోద్, జి అరుణ్‌కుమార్, టి నారాయణ, జి బిందు ప్రసాద్, జె కృష్ణ, సునీత, విజయలక్ష్మి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.



చీఫ్ మెడికల్ ఆఫీసర్‌కు సన్మానం

నవతెలంగాణ-భూపాలపల్లి

ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ పొందనున్న సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి వెంకటేశ్వరరావును సన్మానించారు. శనివారం సాయంత్రం భూపాలపల్లి సింగరేణి ఏరియా హాస్పిటల్‌లో డిప్యూటీ సీఎంవో డాక్టర్ పద్మజ ఆధ్వర్యంలో జీఎం బళ్ళారి శ్రీనివాస్‌రావు చీఫ్ మెడికల్ ఆఫీసర్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ విరమణ అనంతరం సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అలాగే చీఫ్ మెడికల్ ఆఫీసర్‌గా డాక్టర్ వెంకటేశ్వరరావు చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన శేష జీవితం ఆనందమయంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యులు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే గండ్ర

నవతెలంగాణ-రేగొండ



రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మండలంలోని రేపాక గ్రామంలో శనివారం ఎమ్మెల్యే గండ్ర పల్లె నిద్ర చేశారు. ఆదివారం ఉదయాన్నే గ్రామంలోని దళితవాడలోని గడపగడపకూ తిరుగుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మా గ్రామంలో చాలా మంది దళితునప్పటికీ దళితబంధు రాలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా త్వరలోనే దళితబంధు వర్తించేలా చూస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామంలోని పద్మశాలి వాడలోని గడప గడపకు తిరుగుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇల్లు లేని వారికి గృహలక్ష్మి వర్తించేలా చూస్తానని పలువురు మహిళలకు హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. రైతు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని గుర్తు చేశారు. బీసీబంధు ద్వారా కులవృత్తుల వారికి లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు. మైనార్టీల సంక్షేమానికి మైనార్టీబంధు ఏర్పాటు చేసి రూ.లక్ష ఆర్థికసాయం అందిస్తున్నామని తెలిపారు. రూ.20వేల కోట్లతో రైతు రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. సర్పంచ్ పొనగంటి తిరుపతి, ఎంపీటీసీ వెంగళ సుజాతనర్సయ్య, బీర్ఎస్ మండల అధ్యక్షులు అంకం రాజేందర్, రైతుబంధు జిల్లా కోఆర్డినేటర్ మహేందర్, జిల్లా కోఆప్షన్ రహీం ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు రవీందర్రావు, గ్రామ కమిటీ అధ్యక్షులు రాజేందర్, నాయకులు ఉమేష్‌గౌడ్, కోలేపాక బిక్షపతి, పాపిరెడ్డి, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలన్నింటినీ పరిష్కరిస్తా : ఎమ్మెల్యే గండ్ర

కోల్‌బెల్ట్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజూరునగర్ వెంగళరావు వెంచర్ హైటెక్ కాలనీ సమస్యలు పరిష్కరిస్తానని ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఆదివారం హైటెక్ కాలనీలో పర్యటించారు. కాగా కాలనీవాసులు రోడ్లు, డ్రైనేజీ, మున్సిపాలిటీ చెత్త ట్రాక్టర్, పార్క్, గణపతి మండపం, అంగన్వాడి కేంద్రం, పందుల బెడద, కోతుల బెడద ,కుక్కల బెడద, ఇలా అనేక సమస్యలు ఏకరువు పెట్టగా పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. సీసీ రోడ్డు వర్కును త్వరగా ప్రారంభించాలని ఆదేశించారు. కాలనీ వాసులు తూడి భాస్కర్‌రెడ్డి, బొమ్మకంటి పవన్‌కుమార్, సామర్ల లక్ష్మారెడ్డి, పంచనేని రామారావు, రామ్‌రెడ్డి ,రమణారెడ్డి, ప్రభాకర్, హరీష్ ,సతీష్ ,రాజు ,శశికుమార్, ఓదెలు, నరేష్, సతీష్, బాపన్న, శివ, పిన్నింటి శ్రీనివాసరావు, శ్రీనివాసరావు, రవి తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటాం..

బీఆర్‌టీయూ మినీ అంగన్వాడీ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శోభారాణి, అరుణ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

తెలంగాణ రాష్ట్రంలోని మినీ అంగన్వాడి టీచర్ల మంతా సీఎం కేసీఆర్ కు రుణపడి ఉంటామని బీఆర్‌టీయూ మినీ అంగన్‌వాడీ టీచర్స్ అసోసియేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వంపు శోభారాణి, చెన్నోజు అరుణలు అన్నారు. తెలంగాణ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని మినీ అంగన్వాడి సెంటర్లను మెయిన్ అంగన్‌వాడీ సెంటర్‌లుగా అప్‌గ్రేడ్ చేయడాన్ని సంతోషిస్తూ ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో బీఆర్‌టీయూ మినీ అంగన్‌వాడీ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు శోభారాణి ఆరణలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని 3,989మినీ అంగన్‌వాడీ కేంద్రాల్లో కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న టీచర్లందరూ పాఠశాలలో హెల్పర్ టీచర్ పనులు చేస్తూ అంగన్వాడీలను ముందుకు నడిపిస్తూ ప్రభుత్వానికి పేరు తీసుకువచ్చామన్నారు.

అయినప్పటికీ చాలీ చాలని వేతనాలతో తమ కుటుంబాలను గడవడం చాలా ఇబ్బం దిగా మారిందన్నారు. మినీ అంగన్‌వాడీ సెంటర్‌లో పనిచేస్తున్న టీచర్లకు మెయిన్ టీచర్ల కంటే పని భారం ఎక్కువ ఉందని వేతనాలు మాత్రం సరిపోక అప్పులు తీసుకువచ్చి తమ కుటుం బాలను పోషించు కునే వాళ్లమన్నారు. అంగన్‌వాడీ సెంటర్లలో తాము అందిస్తున్న సేవలను సీఎం కేసీఆర్, తమ సంఘం గౌరవాధ్యక్షురాలు కల్వకుంట్ల కవితలు గుర్తించి మినీ అంగన్వాడి సెంటర్లను మెయిన్ అంగన్వాడి సెంటర్ ఎంతో సంతోషకర మన్నారు. చాలీచాలని వేతనంతో పనిచేస్తున్న తమకు మెయిన్ అంగన్వాడీల అప్డేట్ చేస్తున్న సీఎం కేసీఆర్‌కు అందుకు సహకరించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మంత్రి సత్యవతి రాథోడ్‌కు తమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆడెపు వరలక్ష్మి లకు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్టీయూ మినీ అంగన్‌వాడీ టీచర్స్ అసోసియేషన్ నాయకులు రాధ, పద్మ, రామ, శైలజ, సరళ, సమ్మక్క, శారద, సుశీల, మంజుల, కోమల, దివ్య, నవ్య, అమూల్యా, సరళ, కోమల, రాధ తదితరులు పాల్గొన్నారు.





పార్టీ మారిన సీతక్క ప్రధాన అనుచరులు

నవతెలంగాణ - ములుగు

ఎమ్మెల్యే సీతక్క ముఖ్య అనుచరులు, నాయకులు ముఖ్యమంత్రి కేసీఆర్ ములుగు నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, జడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి తెలిపారు. ఆదివారం ములుగు మండలం అబ్బాపూర్ గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, సర్పంచ్ గండి కల్పన కుమారస్వామి, 50మంది కార్యకర్తలు, కన్నాయిగూడెం మండలం నుండి సోషల్ మీడియా ఇన్‌చార్జి, యూత్ అధ్యక్షుడు నరేంద్ల అశోక్, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ తోనే ములుగు నియోజకవర్గంలో అభివృద్ధి సాధ్యం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు రైతుబంధు, రైతుబీమా, దళితబంధు, బీసీబంధు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.

పార్టీ శ్రేణులు తప్పక హాజరు కావాలి

నేడు ఉదయం 11గంటలకు జిల్లా కేంద్రంలోని డీఎల్ఆర్ ఫంక్షన్ హాల్ లో జిల్లా ఇన్‌చార్జి మంత్రి సత్యవతి రాథోడ్, జెడ్పీ చైర్ పర్సన్, నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తో కలిసి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నారని, ముఖ్య అతిదులుగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత హాజరవుతున్నట్టు జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి తెలిపారు. ములుగు నియోజకవర్గంలోని మండల అధ్యక్షులు, గ్రామ శాఖలు, మండల ఇన్‌చార్జిలు, రైతుబంధు సమితులు, గ్రంథాలయ సంస్థ చైర్మెన్లు, ఆత్మ చైర్మెన్లు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు సర్పంచులు,వార్డు సభ్యులు, డీసీసీబీ డైరెక్టర్లు, పీఏసీఎస్ చైర్మెన్లు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అందరూ తప్పక హాజరు కావాలని కోరారు.



ఓటర్ నమోదు అవగాహనా ర్యాలీ

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలంలోని మొట్లపల్లి ఎన్సీసీ విద్యార్థులు ఎన్సిసి అధికారి గుండెల్లి రాజయ్య ఆధ్వర్యంలో పదవ తెలంగాణ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ అజయ్ నందన్ కందూరి ఆదేశానుసారం ఆదివారం మొట్లపల్లి గ్రామంలో ఓటరు నమోదు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్సిసి విద్యార్థులు ప్లకార్డులతో 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు విధిగా ఓటరు నమోదు చేసుకోని ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిజాయితీగా ఓటు వేసి అభ్యర్థులను ఎన్నుకోవాలని కోరుతూ ర్యాలీ చేపట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నరసింహ స్వామి, ఎన్సిసి అధికారి రాజయ్య మాట్లాడారు. ఓటు నమోదు, ఓటు వేయించు విధానంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. రాజ్యాంగం కల్పించిన ఈ అవకాశాన్ని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్, మధుసూదన్, ఎన్సిసి విద్యార్థులు పాల్గొన్నారు.

కాటారంలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డీఓ

నవతెలంగాణ- కాటారం

కాటారం మండలంలో గల 145,146,147,148,149,150 పోలింగ్ కేంద్రాలను మంథని ఆర్డీవో వి హనుమ ఆదివారం సందర్శించారు. 18 సంవత్సరాలు నిండినవారు తప్పనిసరిగా ఫారం-6 ద్వారా ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. కొత్త ఓటర్ జాబితా సరి చేసుకోవాలని బీఎల్‌ఓలకు తెలిపారు. ఓటర్ లిస్టులో ఇంటి నెంబర్లు లేకపోవడం గుర్తించారు. పూర్తి వివరాల కోసం వైజనాలను పూర్తిచేసిన దరఖాస్తు ఫారాలను అందజేయాలన్నారు. కచ్చితంగా ఆరోగ్య ఓటర్ జాబితా సిద్ధం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నాగరాజు, భాస్కర్, ఆర్ఐ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యా కుసుమానికి సన్మానం

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

ఇటీవలే నీట్‌లో మెడిసిన్ సీటు సాధించిన మండలంలోని ఎల్లారెడ్డి పల్లె గ్రామానికి చెందిన నిమ్మల సాత్వికను పిడిసిల్ల సర్పంచ్ నైనకంటి ప్రభాకర్ రెడ్డి ఆదివారం శాలువతో ఘనంగా సన్మానించి అభినందిం చారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చదువు కోవాలనే సంకల్ప బలం ఉంటే చదువుకు పేదరికం అడ్డు కాదన్నారు. పేదింటి కుటుంబంలో పుట్టినప్పటికీ చదువు కు పేదరికం అడ్డుకాదని సాత్విక నిరూపించిందన్నారు. స్వాతిక తల్లిదండ్రులు నిమ్మల సుజాత-భద్రయ్య కష్టపడి చదివించారని, వారి సంకల్పాన్ని నెరవేర్చిన స్వాతిక నీట్ లో రాణించి, మెడికల్ సీట్ పొందడం హర్షనీయ మన్నారు. పుట్టిన ఊరికి, కన్న తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తెచ్చిన స్వాతికను కొనియాడారు.



కూరగాయల వ్యాపారులకు శాశ్వత పరిష్కారం చూపాలి

ప్రియదర్శిని మార్కెట్ కమిటీ అధ్యక్షులు ఏంఏ సలీం

నవతెలంగాణ - ములుగు

కూరగాయల వ్యాపారులకు శాశ్వత పరిష్కారం చూపాలని ములుగు ప్రియదర్శిని మార్కెట్ కమిటీ అధ్యక్షుడు ఎంఏ సలీం అన్నారు. ఆదివారం సలీం ఆధ్వర్యంలో కూరగాయల మార్కెట్ వ్యాపారులు సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 ఏండ్లుగా గ్రామపంచాయతీకి నెలనెలా పన్ను చెల్లించు కుంటూ 25 కుటుంబాలు మార్కెట్‌పై ఆధారపడి జీవిస్తున్నాయన్నారు. గతంలో జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్ వద్ద ఉన్న స్థలంలో సొంతంగా షెడ్లు నిర్మించుకొని వ్యాపారం కొనసాగిస్తున్నారని అన్నారు. గత ఎన్నికల్లో ములుగు సర్పంచ్‌గా గెలిచిన బండారు నిర్మల భర్త హరినాథం కక్షపూరితంగా వ్యవహరించి గ్రామపంచాయతీ నుండి ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా సుమారు 15 లక్షలతో స్వంతంగా నిర్మించుకున్న షెడ్లు తొలగించారని అన్నారు. ఇదే విషయమై ప్రశ్నించగా గొల్లవాడలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధునికంగా రైతు బజార్ నిర్మించారని, గ్రామపచాయతీ 76 లక్షల రూపాయలకు లీజుకు తీసుకున్నామని, కూరగాయల వ్యాపారస్తులు రైతు బజారు వద్దకు వెళ్లి వ్యాపారం చేసుకోవాలని తెలిపారన్నారు. కానీ అక్కడ ఎలాంటి సౌకర్యాలు లేక ఇబ్బందులు పడు తున్నారన్నారు. పలుమార్లు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు విన్నవించినా పట్టించుకోవట్లేదన్నారు. కనీసం టాయిలెట్ల వసతి కూడా లేదని, పేరుకే టాయి లెట్లు నిర్మించినా ఉపయోగంలో లేవన్నారు. రైతు బజార్ లో నిర్మించిన ఆరు షట్టర్లను తమకు ఇవ్వాలని కోరగా ఇవ్వకుండా సర్పంచ్ భర్త అడ్డుపడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి సౌకర్యాలతో మార్కెట్ నిర్మించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మెరుగు సంతోష్, కోయిల లక్ష్మి, ఐలయ్య, ఐలమల్లు, సాంబయ్య, శ్రీను, ఖయ్యూం, రహీం పాషా, కోటిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



పంట నష్టపరిహారం అందించాలి : ప్రజా సంఘాలు

ప్రజా సంఘాలు డిమాండ్

నవతెలంగాణ-మల్హర్‌రావు

వరద ముంపునకు పంటలు,పొలాల్లో ఇసుక మెటలు పెట్టి నష్టపోయిన బాధిత రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించాలని ప్రజాసంఘాల నాయకులు కర్నాటక సమ్మయ్య, అక్కల బాపు యాదవ్, పీక కిరణ్ డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని మల్లారం, రావులపల్లి గ్రామాల్లో వరద ముంపునకు గురైన భూములను పరిశీలించి రైతులను అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. జూలై, 26,27 తేదీలలో కురిసిన అతి భారీ వర్షాలకు సుమారు 3,628 ఎకరాల్లో పంట నష్టం జరిగిందన్నారు. ఇందులో వరి పంట 2,800 ఎకరాలు, పత్తి 350, మిర్చి 440 ఎకరాలు ముంపునకు గురై నష్టపోయారని అన్నారు. అలాగే 2,900 ఎకరాలు, ఇసుక మేటలు వేసాయన్నారు. వర్షాలు పడి నెల రోజులు దాటుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ఉన్నతాధికారులు స్పందించి నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో, ప్రజాసంఘాల నాయకులు, రైతులు పాల్గొన్నారు.






జేసీ నాయకులకు కాంగ్రెస్ పార్టీ సన్మానం

నవతెలంగాణ - కాటారం

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం ఏర్పడ్డ జయింట్ యాక్షన్ కమిటీ (జేసీ) కాటారం రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసం సైతం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. కాటారం మండల కేంద్రంలో కాటారం, మహా ముత్తారం, మలహర్, మహాదేవపూర్, పలిమెల మండలాలను కలుపుకొని కాటారంను రెవెన్యూ డివిజన్ చేయాలని 45 రోజులపాటు జేఏసీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. అప్పటి కల ఇప్పుడు నెరవేరడంతో కాటారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జేఏసీ నాయకులను ఆదివారం ఘనంగా సన్మానించారు. జేఏసీ చైర్మన్ బొమ్మ సమ్మిరెడ్డి, కన్వీనర్ జనగామ కరుణాకర్ రావు లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాటారం మహా ముత్తారం మహదేవపూర్, మల్హర్ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



మొక్కలు నాటిన పాస్టర్లు

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని బెగులూర్లు గ్రామం లోని యేసు ప్రేమించుచున్నాడు ప్రార్థనా మందిరం ఆవరణలో ఆదివారం 'హరిత పండుగ' 'కోటి వక్షార్చన'ను పాస్టర్లు జోసఫ్, ప్రకాష్, సురేష్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు.ముఖ్య అతిథులుగా యేసు ప్రేమించు చున్నాడు పరిచర్యలు ఫౌండర్ పాస్టర్ జోషఫ్ గ్రామ పంచాయతీ సిబ్బంది మల్లేశ్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో చర్చి సంఘ పెద్దలు, ప్రేయర్ టీం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో సత్తా చాటాలి

నవతెలంగాణ-మల్హర్‌రావు

రానున్నఎన్నికల్లో మున్నూరుకాపు నాయకులు సత్తాను చాటాలని, మున్నూరు కాపు సంక్షేమానికి కృషి చెసిన పార్టీలకు తాము మద్దతు ప్రకటిస్తానని మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు భాద్రపు సమ్మయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం హైదరబాద్ నెక్లెస్ రోడ్డు జల విహర్‌లో జరిగిన మున్నూరు కాపు ఫ్లీనరీ సన్నాహక సమావేశానికి మండల మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు భాద్రపు సమ్మయ్య, ఇప్పలపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు శనిగల లక్ష్మన్, రాము,నారాయణ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పట్టాలు

మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సాగులో ఉన్న ప్రతి రైతుకు పట్టాలు ఇస్తామని జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఆదివారం ఆయన నవతెలంగాణతో మాట్లాడారు.

సీఎం కేసీఆర్ బంగారు తెలంగాణ చేస్తానంటూ అప్పుల తెలంగా ణగా మార్చారని అన్నారు. అమలు గానీ హామీలతో రెండు పర్యాయాలు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కేసీఆర్ మళ్ళీ అధికారంలోకి రావడం కోసం కల్లిబొల్లి మాటలు చెబుతున్నాడని ఆరోపించారు. దేశంలో రైతుల ఆత్మహ త్యల్లో తెలంగాణ రెండో స్థానంలో ఉందన్నారు. గిట్టుబాటు ధర లేక 8వేల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నా రని అనా్రు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ధరణి పోర్టల్ రద్దు చేసి సాగులో ఉన్న ప్రతి ఒక్కరికీ పట్టాలు ఇస్తుందన్నారు. ఇందిరమ్మ ఇళ్లు కట్టుకునే పేదలకు రూ. 5లక్షలు, ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు రూ.5 లక్షల ఉచిత వైద్యం, రైతులకు రూ.2లక్షలు రుణమాఫీ, 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ, రూ.500 లకే గ్యాస్ సిలిండర్ తదితరవి అమలు చేస్తామని అన్నారు.

సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్

రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొరిమి రాజ్‌కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి



కార్మిక హక్కులకై నిరంతరం పోరాటం చేస్తున్న సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా భూపాలపల్లి ప్రాంతానికి చెందిన కొరిమి రాజ్ కుమార్ ఎన్నికయ్యారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో జరిగిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభల అనంతరం నూతన కమిటీని ఎన్నుకోగా భూపాలపల్లి ప్రాంతానికి చెందిన కొరిమి రాజ్ కుమార్ ఎన్నికయ్యాడు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ సింగరేణి కార్మికుల హక్కుల పరిష్కారం కోసం ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా అనేక కార్యక్రమాలు ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. గతంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వాసిరెడ్డి సీతారామయ్య పనిచేసేవాడని ఈ మహాసభల అనంతరం ప్రధాన కార్యదర్శిగా రాజ్‌కుమార్ ఎన్నికయ్యారు. కొరిమి రాజ్‌కుమార్ సీపీఐ జిల్లా కార్యదర్శిగా ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీగా పార్టీకి యూనియన్ కు అనేక సేవలు అందించే వారని ఆయన చేసిన సేవలను గుర్తించి నేడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది. సింగరేణి కార్మిక సమస్యలపై అవగాహన కలిగిన వ్యక్తిగా ఇంకా రాబోయే రోజుల్లో కార్మిక సమస్యలపై మరిన్ని ఉద్యమాలు చేయాలని, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రాజ్ కుమార్ ను ఎన్నుకున్నందుకు భూపాలపల్లి సింగరేణి కార్మిక లోకం హర్షం వ్యక్తం చేశారు.

రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు పోరాటం చేయాలని తీర్మానం

నవతెలంగాణ-మహదేవపూర్



మండలంలోని అంబేద్కర్ హాల్‌లో ఆదివారం రెవెన్యూ డివిజన్ సాధన కమిటీ మొదటి సమావేశం ఏర్పాటు చేశారు. ఇందులో సుమారు వివిధ 25 కుల సంఘ నాయకులు పాల్గొని పలు అంశాలపై చర్చించి రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు పోరాటం చేయాలని నిర్ణయించారు. అనంతరం మహదేవపూర్ రెవెన్యూ డివిజనల్ సాధన కమిటీ కన్వీనర్‌గా మోటం వెంకటేశ్వర్లు, కో కన్వీనర్లుగా చెన్నూరి వెంకటయ్య, దాగం సంతోష్ ఎండి రావు, తుడిచేల్ల దుర్గయ్య, సలహాదారులుగా అడపా రాజయ్య, రిటైర్డ్ టీచర్, కోఆర్డినేటర్‌గా బెల్లంపల్లి సురేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రెవెన్యూ డివిజన్ సాధించే వరకు అలుపెరగని పోరాటం చేయాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు గడ్డం స్వామి, మాల మహానాడు మండల అధ్యక్షులు డీకొండ మల్లేష్, మేర కుల సంఘం నాయకులు కొక్కు నారాయణమూర్తి, నాయక పోడు సంఘం మండల అధ్యక్షులు కాలనీని రాములు, నాయి బ్రాహ్మణ విశ్వబ్రాహ్మణ రెడ్డి, వివిధ కుల సంఘ నాయకులు బేడ బుడగ జంగం సంఘ నాయకులు రాములు, సీనియర్ దళిత సంఘ నాయకులు ధర్మయ్య, లింగాల సమ్మయ్య మంథని రవితేజ, వివిధ కుల సంఘ నాయకులు మంథని రాజేందర్, పాత్రికేయులు గుజ్జేటి శ్రీనివాస్ మిన్నుబాయి కాత్రేపుల లచ్చయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కోఆర్డినేటర్ బెల్లంపల్లి సురేష్ మాట్లాడుతూ రెవెన్యూ డివిజన్ వచ్చేవరకు ఈ పోరాటం కొనసాగుతుందని అన్నారు. ఆయా పార్టీల నాయకులు తమ అభిప్రాయాలు చెప్పి ఉద్యమానికి మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు. మహాదేవపూర్ రెవెన్యూ డివిజన్ తెచ్చే వరకు ఏ పార్టీ అండగా ఉంటుందో రాబోయే రోజుల్లో వారికే అండగా ఉంటామన్నారు. మా తాలూకా మా రెవిన్యూ డివిజన్ నినాదంతో పోరాటం చేసి సాధించుకుంటామని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందిన సంఘటన మండల కేంద్రంలో ఆదివారం చోటుచేసుకుంది. ఎస్సై శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం జమ్మికుంట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన కల్లపల్లి రమేష్(38) జమ్మికుంట నుండి తన పల్సర్ బైక్ పై కొడవటంచ దేవస్థానానికి వెళ్లి చిట్యాల మొగుళ్లపల్లి మీదుగా జమ్మికుంటకు వెళ్తున్నాడు. మార్గమధ్యలో మండల కేంద్రం శివారులోని ఎంజెపి రెసిడెన్షియల్ స్కూలు సమీపంలో వేములపల్లి గ్రామానికి చెందిన ఎండి అబ్దుల్ హఫీజ్ బైక్‌ను అతివేగంగా అజాగ్రత్తగా రమేష్ బైక్‌ను ఢీకొట్టాడు. ఈ ఘటనలో రమేష్ తలకు బలమైన గాయం కాగా చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎంకు తరలిస్తుండగా మృతి చెందాడు. మృతుని భార్య కల్లపల్లి అనూష ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఘోర ప్రమాదం.. యువకుడు మృతి

నవతెలంగాణ-వాజేడు

వాజేడు మండలం జగన్నాధపురం వై జంక్షన్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రమాద లో యువకుడు నుజ్జునుజ్జు అయి మృతిచెందాడు. వివరాల్లోకెళ్తే... వెంకటాపురం మండలం నుండి వరంగల్ వైపు కీ వెళ్తున్న ఇసుక లారీ జగన్నాధ పురం వై జంక్షన్ వద్ద పాదచారుని ఢీకొనగా ఇసుక లారీ కింద పడి యువకుడు నుజ్జునుజ్జు అయ్యాడు. మృతి చెందిన వ్యక్తి వాజేడు మండలం మండపాక గ్రామానికి చెందిన చిచ్చడి సురేష్(23)గా గుర్తించారని స్థానికులు తెలిపారు.

డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు

నవతెలంగాణ -మహాముత్తారం

మహాముత్తారం మండలంలోని వివిధ గ్రామాలలో ఆదివారం ఆకస్మికంగా డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు ఎస్సై దాసరి సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడపొద్దని ఎస్సై సూచించారు.

తెలంగాణ రాష్ట్ర చిత్ర కళాకారుల అసోసియేషన్

జాయింట్ సెక్రెటరీగా గుర్రం చందు

నవతెలంగాణ-చిట్యాల



తెలంగాణ రాష్ట్ర చిత్ర కళాకారుల అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీగా గుర్రం చందును నియమించినట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బోస్లే నారాయణరావు ఒక ప్రకటనలో తెలిపారు. చిట్యాల మండల కేంద్రానికి చెందిన గుర్రం చందును ఆదివారం హైదరాబాదులో జరిగిన చిత్రకళాకారుల అసోసియేషన్ సమావేశంలో ఎన్నుకుని ఆయనను ఘనంగా సన్మానించారు. కాగా తన నియామకానికి సహకరించిన రాష్ట్ర చిత్ర కళాకారుల అసోసియేషన్‌కు చందు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



ఘనంగా బోనాలు

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని పలుగ్రామాలలో శ్రావణ మాసపు బోనాల సందడి కనిపించింది. శ్రావణ మాసం ఆదివారం కావడంతో శివసత్తులు, బహుజన పూజారులు పెద్దఎత్తున బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. మంగపేట మాజీ సర్పంచ్ జవంగుల చంద్రశేఖర్, బహుజన పూజారుల సంఘం మండల అధ్యక్షుడు మనపల్లి వేణుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ముత్యాలమ్మ, బొడ్రాయిలకు భోనాలను సమర్పించారు. సకాలంలో వర్షాలు కురవాలని, ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బహుజన పూజారుల సంఘం మండల శాఖ ప్రధాన కార్యదర్శి పల్లపు హరీష్ సభ్యులు కొంచెం శ్రీనివాస్, అలివేలు రవి, నారాయణ, గౌరయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



పార్టీ బలోపేతానికి కృషి చేస్తాం

నవతెలంగాణ -మహాముత్తారం

పార్టీ బలోపేతానికి కృషి మంథని నియోజకవర్గంలో సునీల్ రెడ్డి విజయానికి ప్రతి కార్యకర్త సైనికులుగా పనిచేస్తామని బండ శ్రీకాంత్ అన్నారు. ఆదివారం మంథని కేంద్రంలో అస్సాం ఎమ్మెల్యే సుశాంత్, పెద్దపెల్లి జిల్లా ఇన్‌చార్జి రావుల రామనాథ్, మాజీ ఎమ్మెల్యే రామ్ రెడ్డి, మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి చందు పట్ల సునీల్ రెడ్డి సమక్షంలో మహా ముత్తారం మండల యువమోర్చా అధ్య క్షునిగా బండ శ్రీకాంత్, మహిళా మోర్చా అధ్యక్షురాలుగా పులుస కవితను నియమించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ బాధ్యతలు అప్పజెప్పిన సునీల్ రెడ్డికి, మండల అధ్యక్షులు సంపత్‌కు ధన్యవాదాలు తెలిపారు. మండల అధ్యక్షుడు సంపత్, పూర్ణచందర్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి రమణాకర్, యువ మోర్చా నాయ కుడు సిరికొండ సందీప్ రావు, ఉపసర్పంచ్ తిరుపతి, గిరిజన అధ్యక్షుడు అంజిబాబు, కొర్లకుంట గ్రామ అధ్యక్షుడు అర్జున్, దేవేందర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చల్లాకు శుభాకాంక్షలు తెలిపిన శంకర్‌రావు

నవతెలంగాణ-నడికుడ



బీఆర్ఎస్ పార్టీ పరకాల శాసనసభ అభ్యర్థి గా సీఎం కేసీఆర్ ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పరకాల శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డిని హనుమకొండలోని వారి స్వగృహంలో బీఆర్ఎస్ పార్టీ నడికూడ మండల బీసీ సెల్ ఉపాధ్యక్షుడు, అరె సంక్షేమ సంఘం నడికూడ మండల ప్రధాన కార్యదర్శి మొర్తాల శంకర్ రావు ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ట్రాఫిక్ పోలీసులకు హెల్మెట్లను అందజేసిన ఏసిపి

నవతెలంగాణ-హన్మకొండ



ట్రాఫిక్ నియంత్రణకై నిరంతరం విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులకు తమవంతు సహకారాన్ని అందించేందుకుగాను యాక్ట్ ఫైబర్ నెట్ యాజమాన్యం ముందుకు వచ్చింది. ఇందుకుగాను ట్రాఫిక్ సిబ్బందికి అవసరమైన ట్రాఫిక్ హెల్మెట్లను ట్రాఫిక్ అధికారులకు అందజేసారు. ఈసందర్భంగా హనుమకొండ ట్రాఫిక్ ఏసిపి కార్యాలయములో ఏర్పాటు చేసిన కార్యక్రమములో ఏసిపి భోజరాజు సిబ్బంది ట్రాఫిక్ హెల్మెట్లను అందజేసారు. ఈకార్యక్రమములో ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్లు సీతారెడ్డి, సుజాత, వెంకన్న, యాక్ట్ ఫైబర్ నెట్ స్థానిక ప్రతినిధులు ఎస్.సందీప్, టి.రాజు, ఎండీ. జాకీర్‌తోపాటు ట్రాఫిక్ ఎస్సైలు ఇతర ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

ఫ్లెక్సీ షాప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే నరేందర్



నవతెలంగాణ-మట్టెవాడ

కరీమాబాద్ కు చెందిన జయమహేష్ కరీమాబాద్ సుభాష్ రోడ్ రాంలక్ష్మణ్ దగ్గర నూతనంగా ఏర్పాటు చేసుకున్న సలాసర్ బాలాజీ ఫ్లెక్సీ ప్రింటింగ్ షాప్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరై ప్రింటింగ్ షాపును ప్రారంభించి మహేష్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపారంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. కార్పొరేటర్లు పల్లం పద్మ రవి, గుండేటి నరేందర్, దిడ్డి కుమారస్వామి, మరుపల్ల, గందే కల్పననవీన్, ముష్కమల్ల అరుణ సుధాకర్, భోగి సువర్ణ సురేష్, పోశాల పద్మ స్వామిగౌడ్, మాజీ కార్పొరేటర్ నాగపూరి కల్పన సంజయ్‌బాబు, స్థానిక బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు పొగాకు సందీప్‌లతో పాటు వివిధ డివిజన్ల అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అరూరికి బీఆర్ఎస్ నాయకుల అభినందనలు



నవతెలంగాణ-పర్వతగిరి

బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ కు మూడోసారి వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎన్నికైన సందర్భంగా ఆదివారం ఎమ్మెల్యే నివాసంలో ఎనుమాముల మార్కెట్ మాజీ డైరెక్టర్ ఏకాంతం, పర్వతగిరి మండల రైతు విభాగం అధ్యక్షులు బాలే వెంకట్‌రాజ్, అయినవోలు దేవస్థానం డైరెక్టర్ బండి సాయిలు, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కొల్లూరి రవి, గ్రామ బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు గోపరాజు సారయ్య, మండల యువజన నాయకులు గొర్రెకుంట రఘు, మాజీ సర్పంచ్ జిల్లా రాములు, వార్డు సభ్యులు జిల్లా సౌజన్య, మెరుగు నవీన్, గోపరాజు రజిత, సంపత్, యూత్ నాయకులు వడ్లకొండ ప్రసాద్, గోపరాజు మహేష్, ముదిరాజ్ సంఘం నాయకులు గోదారి దేవేందర్, యాదవ సంఘం అధ్యక్షులు పిడుగు రమేష్, బండి సారయ్య, బండి సమ్మయ్య, బండి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు శాయంపేట టీం ఎంపిక



నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామానికి చెందిన మహిళ విభాగం టీం శనివారం జరిగిన త్రో బాల్ జిల్లా స్థాయి మహిళ విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతి అందుకున్నారు. ధర్మసాగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శనివారం ఇషా ఫౌండేషన్ గ్రామోత్సవాలు ఆధ్వర్యంలో వరంగల్, హనుమకొండ జిల్లాలలోని వివిధ గ్రామాల చెందిన 21 ఏళ్లకు పైబడిన క్రీడాకారులకు జిల్లాస్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. శాయంపేట మహిళా విభాగం టీం త్రో బాల్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థాయిలో నిలిచారు. వీరికి ఇషా ఫౌండేషన్ సభ్యులు శిరీష, వేణుగోపాల్ ప్రశంసాపత్రాలతో పాటు, రూ.5 వేల నగదు పురస్కారాన్ని అందించారు. సెప్టెంబర్ నెలలో సిద్దిపేటలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు మహిళా విభాగం టీం ఎంపికైనట్లు పిఈటి, టీం కోచ్ తెలిపారు. త్రో బాల్ జిల్లా స్థాయి క్రీడలలో ప్రథమ బహుమతి అందుకున్న టీం సభ్యులు తుత్తుర్ల శ్వేత, చైతన్య, రాధారపు శరణ్య, బాసాని లావణ్య, ధనలక్ష్మి, దిండిగాల మహాలక్ష్మి, ఉప్పునూతల మానస, కవిత, పిఈటి, టీం కోచ్ కరితను స్థానిక సర్పంచ్ కందగట్ల రవి, ఎంపిటిసి బాసాని చంద్రప్రకాష్‌లు అభినందించారు. శాయంపేట గ్రామ పేరును జిల్లా స్థాయిలో నిలబెట్టడమే కాకుండా, రాష్ట్రస్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

రోడ్డు నిర్మాణ పనులు నిలిపివేయాలి: భూ బాధితులు



నవతెలంగాణ-కమలాపూర్

కమలాపూర్ నుండి పంగిడిపల్లికి నిర్మిస్తున్నటువంటి రోడ్డు విస్తరణ పనులు నిలిపివేయాలని రాష్ట్ర హైకోర్టు స్టే విధించినప్పటికీ అధికారులు హైకోర్టు ఆర్డర్ ను ధిక్కరించి పనులు చేపట్టడం బాధాకరమన్నారు. హైకోర్టు ఇచ్చిన స్టేను అమలు చేయాల్సిన అధికారులే స్టే ఆర్డర్ ను పట్టించుకోకుండా రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నా ఉన్నతాధికారులు పట్టించుకోవడంలేదన్నారు. రోడ్డు విస్త రణ పనులు నిలిపివేయాలని భూ బాధితులు కోరారు. ఈసందర్భంగా భూ బాధితులు మాట్లాడుతూ కమలాపూర్ నుండి పంగిడిపల్లికి గతంలో ఉన్న రోడ్డును నిర్మాణం చేయకుండా రోడ్డుకి ఇరువైపులా ఉన్న భూ యజమానులకు భూసేకరణ చట్టం 2013 ప్రకారం ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా పనులు చేపట్టడంతో రాష్ట్ర హైకోర్టు లో రిట్ పిటిషన్ నెం 13426/2023 వేయగా రోడ్డు విస్తరణ పనులు ఆపాలని రాష్ట్ర హైకోర్టు స్టే విధించింది. రోడ్డు నిర్మాణ పనులు నిలిపివేయాలని స్టే ఆర్డర్ ఇచ్చినా ఉన్నత అధికారులకు తెలిసినప్పటికీ గత నాలుగైదు రోజులుగా కాంట్రాక్టర్ నిర్మాణ పనులు చేస్తుండడంతో రాష్ట్ర హైకోర్టు దృష్టికి తీసుకువెళ్తామని భూబాధితులు తెలిపారు ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణ పనులు నిలిపివేయాలని భూబాధితులు కోరారు. భూబాధితులు ఓస్కుల సునీల్ కుమార్, రవి, మాట్ల అనిల్, మాట్ల రజిత, మమత, మాట్ల రాజేష్, తదితరులు తెలిపిన వారిలో ఉన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

నవతెలంగాణ-ఆత్మకూర్

మద్యం సేవించి వాహనాలు నడిపిన, సంబంధిత వాహన పత్రాలు లేకున్నా కఠిన చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్సై ప్రసాద్ తెలిపారు. ఆదివారం ఆత్మకూరు మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. జాతీయ రహదారి కావడంతో వాహనదారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రమాదాల నివారణ కోసం నిరంతరం తనిఖీలు నిర్వహిస్తామన్నారు. యువకులు అతివేగం జాగ్రత్తగా వాహనాలు నడుపుతున్నారని వారిపై దృష్టి సారించి కేసులు నమోదు చేస్తే భవిష్యత్తులో ఎలాంటి ఉద్యోగాలు రావన్నారు .ప్రతిఒక్కరు రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలన్నారు. ఈ వాహనాల తనిఖీలలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ఓరుగల్లు గడ్డ కళాకారులకు అడ్డ: చీఫ్ విప్ దాస్యం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ఓరుగల్లు గడ్డ కళాకారుకలు అడ్డా అని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. మదర్ ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మోటే చిరంజీవి అధ్యక్షతన సంగీత, సాంస్కృతిక, సామాజిక రంగాలలో విశిష్ట సేవలు అందించిన 150 మందికి అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం హన్మకొండ సుబేదారిలోని రెడ్‌క్రాస్ సొసైటీ హాల్‌లో మదర్ థెరిసా జయంతిని పురస్కరించుకొని మదర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన చిన్నారుల నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రభుత్వ చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా ఎనలేని సేవ చేస్తున్నటువంటి మదర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మోటె చిరంజీవిని అభినందించారు. సంగీత, సాహిత్య సామాజిక స్వచ్ఛంద సేవా సంస్థల్లో పని చేసినటువంటి ఇంత మందిని ఒకే వేదిక దగ్గరికి తీసుకురావడం అభినందనీయమన్నారు. వివిధ జిల్లాల నుండి, రాష్ట్రాల నుండి విచ్చేసినటువంటి కవులు, రచయితలు కళాకారులను ఘనంగా సన్మానించారు. కళాకారుల కోసం హనుమకొండ నగరం వేదికగా సరిగమ పార్కును, కాళోజీ కళాక్షేత్రాన్ని అభివృద్ధి పరిచి కళాకారుల కోసం అందుబాటులోకి తెస్తానన్నారు. ప్రైవేటు అధ్యాపకుడిగా పనిచేస్తూ ఫౌండేషన్‌ను నిర్వహించడం ఇటువంటి కార్యక్రమాలు చేయడం గర్వకారణమన్నారు. ఓరుగల్లు



గడ్డ కళాకారులకు అడ్డా అని కళాకారులను ప్రోత్సహించడం కళామ తల్లి ముద్దు బిడ్డలను సత్కరించడం సంతోషకరమన్నారు. ఈకార్యక్రమంలో మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, బలగం సినిమా ఫేమ్ బాబన్న ప్రముఖ కవి పొట్లపల్లి శ్రీనివాసరావు, రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ పెద్ది వెంకట్ నారాయణగౌడ్, కోశాధికారి పాపిరెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు ఈవీ శ్రీనివాస్, మదర్ ఫౌండేషన్ రాష్ట్ర వైద్య కన్వీనర్ డాక్టర్ పాంచాల్రాయ్, ప్రముఖ రచయిత ప్రిన్సిపాల్ ఆసనాల శ్రీనివాస్, ప్రముఖ కవి ఉపాధ్యాయులు బిల్లా మహేందర్, మదర్ ఫౌండేషన్ సలహాదారులు తుమ్మ అమరేష్, జక్కు భిక్షపతి, కల్చరల్ కన్వీనర్ డాక్టర్ ఏకవీర, శ్రీవిద్య, కళాశారద, రజిత తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రానికే ఆదర్శం పరకాల నియోజకవర్గం: ఎమ్మెల్యే చల్లా



నవతెలంగాణ-ఆత్మకూర్

కోట్లాది రూపాయల నిధులతో పాటు అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చి రాష్ట్రానికే ఆదర్శంగా పరకాల నియోజకవర్గం అభివృద్ధి చేస్తున్నానని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఆదివారం ఆత్మకూరు మండలం అక్కంపేట గ్రామ సర్పంచ్ ఎన్నతాళ్ళ విజయఅంశాల్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ బీఆర్ఎస్ పార్టీ కండవా గప్పి పార్టీలోనికి ఎమ్మెల్యే ధర్మారెడ్డి స్వాగతించారు. రాష్ట్రంలోనే పరకాల నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. కనివిని ఎరుగని రీతిలో దళిత బంధు, గృహలక్ష్మి, డబుల్ బెడ్‌రూంలు, బీసీ బంధు ప్రభుత్వ పథకాలను అందరికీ అందిస్తున్నామన్నారు. పథకాలను అందుకున్న వారిని చూసి కాంగ్రెస్ పార్టీతో పాటు బిజెపి నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని వారందరికీ అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తానని ఎమ్మెల్యే భరోసానిచ్చారు. కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తలను, నాయకులను పట్టించుకునే సమర్థులు లేరని బీఆర్ఎస్ పార్టీలో చేరితే కంటికి రెప్పలా కాపాడుకుంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తానన్నారు. నియోజకవర్గంలో 24 గంటలు ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటున్నానని ప్రజాసేవే నాలక్ష్యంగా పెట్టుకొని పని చేస్తున్నానని కాంగ్రెస్ నుంచి భారీగా చేరుతున్నారన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎన్నతాళ్ళ రవీందర్, మండల పార్టీ అధ్యక్షులు లేతాకుల సంజీవరెడ్డి, మార్కెట్ ఏఎంసీ చైర్మన్ బొల్లబోయిన రాధారవియాదవ్, జిల్లా నాయకులు కాంతాల కేశవరెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగనబోయిన దేవరాజు పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద ప్రజలకు అండగా సీఎం కేసీఆర్

కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ లోకి చేరికలు

నవతెలంగాణ-దామెర

నిరుపేద ప్రజలకు అండగా సీఎం కేసీఆర్ సారథ్యంలో అద్భుతమైన ఫలితాలు అమలు చేస్తున్నారని పరకాల శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి అన్నారు. దామెర మండలం కోగిలివాయి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గులాబీ గూటికి చేరారు. వారిని ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ఎదురులేని శక్తిగా ఎదిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించినట్లు గమనిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలోకి చేరడానికి ఉత్సవం చూపుతున్నారన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం బీఆర్ఎస్ ప్రభుత్వం ద్వారానే సాధ్యమవుతుందని నాయకులకు విశ్వాసం ఉందన్నారు. తెలంగాణ సాధించిన పార్టీ ఏదైనా సాధిస్తుందని నమ్మకంతో ప్రజలు బలంగా నమ్ముతున్నారన్నారు. జరుగుతున్న అభివృద్ధిని అందరూ గమనిస్తున్నారన్నారు. అనునిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. పార్టీలో చేరిన వారు చుక్క బాస్, ఈసం పెల్లి మొగిలి,



గడ్డం రంజిత్ కుమార్, మేకల ఎల్లయ్య చుక్క యుగేందర్, ఆకునూరు రవి, ఈసంపల్లి శ్రీను, గడ్డం సురేందర్, మేకల కిషన్, చుక్క చిరంజీవి, చుక్క నాదం, చుక్కా మొగిలి, ఈసంపల్లి సారంగపాణి, గడ్డం రామచందర్, మేకల దేవేందర్, గడ్డం రమేష్‌లు ఉన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గట్ల విష్ణువర్ధన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గండు రామకృష్ణ, ఎంపీపీ కాగితాల శంకర్, వైస్ ఎంపీపీ జాకీర్‌అలీ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిరుపేదల ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం



నవతెలంగాణ-హనుమకొండ

నిరుపేదల ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. బీసీబంధు పథకంలో భాగంగా పెట్టిన కిరాణా షాపును ఆదివారం ఆయన ప్రారంభించారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం దీన్‌దయాళ్‌నగర్‌కు చెందిన రాయబారపు శ్రీనివాస్ బీసీ బంధు పథకం ద్వారా లబ్ధి పొంది కిరాణా షాప్ పెట్టడంతో చీఫ్ విప్ వినయ్ భాస్కర్ ముఖ్యఅతిథిగా హాజరై షాపును ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కిరణా షాప్ ప్రారంభించడం చాలా ఆనందకరంగా ఉందని నియోజకవర్గంలో అసలు సిసలైన అర్హులకు మాత్రమే ప్రభుత్వ పథకాలను అందిస్తున్నామని ఎలాంటి అవకతవకులకు తావు లేకుండా సంక్షేమ పథకాలు ప్రతి నిరుపేద కుటుంబానికి అందిస్తున్నామని తెలుపుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుపేదల పక్షపాతి అని వారి ఆర్థిక స్వావలంభనే లక్ష్యంగా దళిత బంధు, బీసీ బంధు, మైనార్టీలకు లోన్లతో పాటు నిరుపేద కుటుంబంలో ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో పాటు ప్రతి రైతుకు రైతుబంధు ద్వారా నగదు జమ చేస్తూ వారికి ఆర్థికంగా భరోసా కల్పిస్తున్న ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రమే అని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలను తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ అమలు చేస్తున్నారని రానున్న రోజుల్లో ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వానికి బ్రహ్మరథం పడతారని తెలుపుతూ మూడోసారి కూడా ముఖ్యమంత్రి కెసిఆర్ అనే ధీమాను ఆయన వ్యక్తం చేశారు.

సీపీఎం శిక్షణ తరగతులు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



సీపీఎం శిక్షణ తరగతులు హనుమకొండ పశ్చిమ కమిటీ ఆధ్వర్యంలో రెండవ రోజు హనుమకొండ రాంనగర్ లోని కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ఈతరగతులకు ప్రిన్సిపాల్‌గా సీపీఎం మండల కార్యదర్శి వి.వీరన్ననాయక్ వ్యవహరించారు. మతం, మతోన్మాదం క్లాస్ బోధిస్తున్న సీపీఎం హనుమకొండ జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ ఎల్.దీప మతం అంటే ఏంటిది, మతం ముందా మనిషి ముందా అనే అంశాన్ని, సమాజంలో మతం పాత్ర ఏంటి, మతాన్ని అడ్డుపెట్టుకొని మతోన్మాద పార్టీలు ఏ వైఖరిలో దేశ ప్రజలను కులాల పేరుతో మతాల పేరుతో ఏ విధంగా చీల్చుతున్నారు ఇలా అనేక విషయాలని ఈ క్లాసులో వివరించారు. మతోన్మాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మతోన్మాదులుగా ఉన్నట్లయితే దేశం అభివృద్ధి ఉండదని వివరించారు. దేశం మొత్తాన్ని మరో మణిపూర్‌లా చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, ప్రజలు అందరూ జాగ్రత్తగా వ్యవహరించాలని చెప్పారు. మతోన్మాదులను దేశం నుండి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈతరగతుల్లో మండల నాయకులు కుక్కముడి రవీందర్, వల్లేపు లింగమూర్తి, వల్లేపు రాజు, కూస రాజేష్, ఎస్.రజిత, అర్షియ రమాదేవి, స్వప్న, సంపూర్ణ, మురళి, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

నేడు రైతులకు పంట నష్ట పరిహార చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-ఖానాపురం

మార్చి నెలలో అకాల వర్షం కారణం వలన నష్టపోయిన రైతులకు పంట నష్ట పరిహారం చెక్కుల పంపిణీ సోమవారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా చెక్కుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని మండల వ్యవసాయ అధికారి భోగ శ్రీనివాస్ తెలిపారు. కొత్తూరు, రంగాపురం, రాగంపేట, మటు వీరారం, తుంగభంధ రైతులకు మండల కేంద్రంలోని లక్ష్మి దుర్గ ఫంక్షన్ హాల్ నందు చెక్కుల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు, బుధరావుపేట, ఐనపెల్లి, మంగళగిరి పేట గ్రామ రైతులకు బుధరావుపేట రైతు వేదికలో చెక్కుల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. చెక్కుల పంపిణీ కార్యక్రమానికి రైతులు అందుబాటులో ఉండాలని వారు కోరారు.

సెప్టెంబర్ 1 నుండి యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల సమ్మె

నవతెలంగాణ-కెయు క్యాంపస్

తెలంగాణ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు 1445 మందిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి గత 125 రోజుల నుంచి కూడా వివిధ రకాల ఆందోళన, పోరాటాలు చేస్తున్నా కాని ప్రభుత్వం నుంచి స్పందించక పోతే సెప్టెంబరు 1వ తేదీ నుండి రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయాలలో సమ్మె చేపడుతామని తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్ కుమార్ లోధ్ పిలుపునిచ్చారు ఆదివారం ు జరిగిన గూగుల్‌మీట్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని సంఘాలను కలుపుకొని సమ్మె చేయాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ వర్కింగ్ చైర్మెన్ డాక్టర్ ఎం రామేశ్వరరావు, చైర్‌పర్సన్ పల్లా రేష్మా రెడ్డి, కన్వీనర్ రాజేష్ ఖన్నా, కో- కన్వీనర్ దశరథం, ఆర్డీ ప్రసాద్, డాక్టర్ అనిల్‌కుమార్, కో చైర్మన్ జరుపుల చందూలాల్, కల్పన, సోమేశ్, సుదర్శన్ రెడ్డి, ఆదిత్య వినోద్, భాస్కర్, డాక్టర్ జి.వెంకటేశ్వర్లు, డాక్టర్ వెంకటేష్, రాజేంద్రప్రసాద్, రవీందర్‌రెడ్డి, శరత్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

ఓటు హక్కు నమోదుపై విస్తృత ప్రచారం చేయాలి

నవతెలంగాణ-ఆత్మకూర్

కొత్తగా నమోదు చేసుకునే ఓటు హక్కుపై గ్రామాలలో విస్తృ ప్రచారం చేయాలని ఆర్డీవో కె.శ్రీనివాస్ సూచించారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పోలింగ్ కేంద్రాలను పరకాల ఆర్డిఓ శ్రీనివాస్, ఆత్మకూర్ తహసిల్దార్ సురేష్‌కుమార్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆదివారం ఆత్మకూరు మండలంలోని పలు గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆత్మకూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో ఓటర్ నమోదు కేంద్రాలను పరిశీలించి పలు సూచనలు సలహాలను రెవెన్యూ సిబ్బందికి ఇచ్చారు. అలాగే అన్ని గ్రామాలలో 18 సంవత్సరాలు వయసు నిండిన యువతీయువకులను కొత్త ఓటర్లుగా పేరు నమోదు ముమ్మరం చేయాలని ఆదేశించారు. చనిపోయిన వారిని గుర్తించి ఓటర్ లిస్ట్ నుండి పేరు తొలగించాలన్నారు. అంగన్‌వాడీ సిబ్బంది పాఠశాలను నిర్వహిస్తూనే నమోదు కార్యక్రమం ముమ్మరం చేయాలన్నారు. మళ్లీ సెప్టెంబర్ 2,3 తేదీలలో కొత్త ఓటర్ నమోదు కార్యక్రమం ఉంటుందని ప్రతి గ్రామంలో తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. ఎవరైనా నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు సకల సౌకర్యాలు కల్పించాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు.

పోగొట్టుకున్న బంగారాన్ని అప్పగించిన ట్రాఫిక్ పోలీసులు



నవతెలంగాణ-వరంగల్

ఆటోలో మర్చిపోయిన సుమారు రూ.12 లక్షలు విలువగల 240 గ్రాముల బంగారు ఆభరణాలు ఉన్న బ్యాగ్‌ను నిమిషాల వ్యవధిలో గుర్తించి తిరిగి బాధిత మహిళకు వరంగల్ ట్రాఫిక్ పోలీసులు ఆదివారం అప్పగించారు. ఈసంఘటన సంబంధించి ట్రాఫిక్ ఏసిపి భోజరాజు వివరాలను వెల్లడించారు. గత రాత్రి కాశిబుగ్గ, ఇందిరమ్మ కాలనీకి చెందిన కందగట్ల జ్యోత్స్న వరంగల్ చౌరస్తా బట్టలతో పాటు తన ఇంటిలోని బంగారు ఆభరణాలకు మెరుగు పెట్టించుకొని ఆటోలో కాశిబుగ్గ చౌరస్తాలో దిగి ఇంటికి వెళ్ళిందని, బంగారు ఆభరణాల బ్యాగ్‌ను ఆటోలోనే మర్చిపోయిందన్నారు. సదరు బాధిత మహిళ కాశిబుగ్గ చౌరస్తాలో ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న హోంగార్డు ఎర్ర రవికి సమాచారం ఇవ్వడంతో తక్షణమే అప్రమత్తమైన హోంగార్డు తన మ్యాన్ ప్యాక్ ద్వారా ఇన్స్ స్పెక్టర్ వెంకన్నతో పాటు, ట్రాఫిక్ సిబ్బందికి సమాచారం అందించాడు. వెంటనే అప్రమత్తమైన వరంగల్ ట్రాఫిక్ పోలీ సులు వరంగల్లోని అన్ని ఆటో స్టాండ్ల తో పాటు, ఆటో యూనియన్‌లకు సమాచారం ఇచ్చారు. బాధిత మహిళ ప్రయాణించిన ఆటో డ్రైవర్ తన ఉన్న బ్యాగును గుర్తించి ఆటో యూనియన్, పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ట్రాఫిక్ పోలీసులు ఆటోలోని బంగారు ఆభరణాల బ్యాగును స్వాధీ నం చేసుకొని బాధిత మహిళకు ట్రాఫిక్ ఏసిపి భోజరాజు, వరంగల్ ట్రాఫిక్ ఇన్స్‌స్పెక్టర్ వెంకన్న ఎస్.ఐ శ్రవణ్‌కుమార్, హోంగార్డ్ రవిల సమ క్షంలో బాధిత మహిళకు బంగారం ఉన్న బ్యాగ్‌ను తిరిగి అప్పగించారని తెలిపారు. ట్రాఫిక్ హోంగార్డు రవితో పాటు ట్రాఫిక్ అధికారులు వేగంగా స్పందించి నిమిషాల వ్యవధిలో రూ.12లక్షల విలువైన 240 గ్రాముల బంగారు ఆభరణాలు ఉన్న బ్యాగ్‌ను తిరిగి తమకు అప్పగించినందుకు బాధిత మహిళతో పాటు వారి కుటుంబసభ్యులు ట్రాఫి క్ పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి

నవతెలంగాణ-శాయంపేట



కాలికి ఇన్ఫెక్షన్ కావడంతో వైద్యులు కాలు మధ్య వేలు తీసేసినప్పటికీ కాలు నొప్పి తగ్గకపోవడంతో కాలు తీసివేయాల్సి వస్తుందని వైద్యులు చెప్పగా, మనస్థాపం చెందిన వృద్ధుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా చికిత్స పొందుతూ ఆదివారం మరణించినట్లు ఎస్సై దేవేందర్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం మండలంలోని జోగంపల్లి గ్రామానికి చెందిన రాపర్తి సారయ్య (75)కు గత ఏడాది క్రితం ఎడమ కాలు ఇన్ఫెక్షన్ కాగా వైద్యులు పరీక్షలు నిర్వహించి కాలు మధ్య వేలు తీసివేశారు. ఎన్ని మందులు వాడినా కూడా మరల కాలనొప్పి తగ్గలేదు. దీంతో సారయ్య కుమారుడు భిక్షపతి తన తండ్రిని ఆస్పత్రిలో చూపించగా మందులతో నయం కాకపోతే కాలు తీసివేయాల్సి వస్తుందని వైద్యులు చెప్పారు. అప్పటినుండి మనస్థాపానికి గురైన సారయ్య శనివారం మధ్యాహ్నం ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో ఇంట్లో ఉన్న పురుగుల మందు సేవించి అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. గమనించిన చుట్టుపక్కల వారు కుటుంబసభ్యులకు సమాచారం అందించగా సారయ్యను చికిత్స నిమిత్తం ఎంజిఎంకు తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మరణించాడు. మృతుడి కుమారుడు భిక్షపతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దేవేందర్ తెలిపారు.

బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-కాజీపేట

గ్రేటర్ వరంగల్ కాజీపేట 62, 63 డివిజన్ చెందిన కాంగ్రెస్, బిజెపి నాయకులు సుమారు 100 మంది ఆదివారం బీఆర్ఎస్ పార్టీలో చేరగా కాజీపేట బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు రాష్ట్ర జాగతి ఉపాధ్యక్షులు, మాజీ కార్పొరేటర్ దాస్యం విజయభాస్కర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో కర్ర హరీష్ రెడ్డి, విక్టరీ, నిఖిల్, రాహుల్, శివ సాయి, హుస్సేన్, పవన్, షాదబ్, వెంకట్, శ్రీకాంత్, ప్రకాష్, ఆకాష్, సతీష్, దినేష్, వంశీ, సీనియర్ నాయకులు సుంచు కృష్ణ, సుంచు అశోక్, నార్లగిరి రమేష్, పాలడుగుల శివకుమార్, రంజిత్ రఘు, ప్రభాకర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

నవతెలంగాణ-కాశిబుగ్గ



కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ నాయకుడు రిటైర్డ్ ఐపీఎస్ అధికారి కెఆర్ నాగరాజు అన్నారు. గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్‌కు చెందిన వివిధ పార్టీల నాయకులు ఆదివారం భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి నాగరాజు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో బీఆర్ఎస్ పార్టీ యూత్ నాయకుడు కుంభం శివ పటేల్, బిజెపికి చెందిన సిరిగిరి జంపయ్య, సీపీఐకి చెందిన రబ్బాని తదితరులు ఉన్నారు. ఈకార్యక్రమంలో పిసిసి సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్, కాంగ్రెస్ వరంగల్ మండల అధ్యక్షుడు జన్ను అరుణాకర్, నాయకులు డాక్టర్ కమలాకర్, తిరుపతి, సౌరం అభిలాష్, ఎండీ. జావిద్, ఎస్.కె జావిద్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పేదల పార్టీ అని మరోసారి రుజువైంది

నవతెలంగాణ-రాయపర్తి



ఇచ్చిన హామీ మేరకు అసెంబ్లీ ఎన్నికల్లో ఎస్సీ సామాజిక వర్గానికి 18 శాతం సీట్లు కల్పించడంతో కాంగ్రెస్ పార్టీ మరోసారి పేదల పార్టీ అని రుజువు చేసుకుందని మాదిగ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు గారె వెంకటేష్ మాదిగ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండడం గర్వించదగిన విషయమన్నారు. రాష్ట్ర, జాతీయ పార్టీలు నిమ్న జాతులకు ఎన్నికల్లో నిలిచే అవకాశాన్ని కల్పించాలన్నారు. బడుగు, బలహీన వర్గాలు అంటే ఓటర్లే కాదు పాలన వర్గాలు చేపట్టే లీడర్లు అనే విషయాన్ని రాజకీయ పార్టీలు గుర్తించాలన్నారు. దళితుల కోసం ఇచ్చిన హామీలను బీఆర్ఎస్ పార్టీ ఏ ఒక్కటి అమలు చేయలేదని దుయ్యబట్టారు. ఇప్పటికైనా తీరు మార్చుకొని ఎస్సీ సామాజిక వర్గానికి సముచిత న్యాయం కల్పించాలని కోరారు. ఈసమావేశంలో రాష్ట్ర కార్యదర్శి సదిరపు సాయిలు, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు కొండేటి జోసెఫ్, జిల్లా కార్యదర్శి ఆకులపెల్లి రవి, మండల నాయకులు గారే సంపత్, ఆకుల పెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల సవరింపుల జాబితాను పరిశీలించిన అదనపు కలెక్టర్ డేవిడ్

నవతెలంగాణ-నరసింహులపేట



మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఆదివారం ఓటర్ల సవరింపుల జాబితాను అదనపు కలెక్టర్ డేవిడ్ పరిశీలించారు. అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ అత్యంత ప్రాధాన్యత గల ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకొని మెరుగైన సమాజం కోసం 18 ఏళ్ళ నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకొని పోలింగ్ సమయంలో తప్పనిసరిగా వినియోగించుకోవాలన్నారు. ఓటు హక్కు ద్వారానే ఒక మంచి నాయకుడిని ఎన్నుకునే అవకాశం ఉందని, ఓటర్లు చైతన్యవంతులై తమ ఓటు హక్కును వినియోగించుకోవడం బాధ్యతగా గుర్తుంచుకోవాలన్నారు. యువత ఓటును నమోదు చేసుకుని తప్పనిసరిగా వినియోగించుకోవాలని అన్నారు. ఆయన వెంట స్థానిక తహసీల్దార్ వివేక్, డిప్యూటీ తహసీల్దార్ సంజీవ తదితరులు పాల్గొన్నారు.

ఫోటోగ్రాఫర్ కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-గూడూరు



మండలంలోని సీతానాగారం గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ సుతారి హరీష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులకు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మానుకోట ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ శాశ్వత సభ్యుడు కుటుంబ భరోసా పథకం 1,50,000 చెక్కును ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మానుకోట జిల్లా అధ్యక్షులు నీలం రమేష్, రాష్ట్ర అధ్యక్షులు హుసేన్, గూడూరు మండల అధ్యక్షులు చెన్నబోయిన లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి అజ్మీరా వెంకట్, గౌరవ అధ్యక్షులు బురగాని శ్రీరామ్, గౌరవ సలహాదారుడు లాల్ సింగ్, కార్యవర్గ సభ్యులు అప్పల వేణు, శ్రీను, మంగీలాల్, అనిల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలచందర్ పాల్గొన్నారు.

ఛలో హైదరాబాద్ విజయవంతం చేయండి

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి
ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ

నవతెలంగాణ-జనగామ

ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కొరకు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీసీ) ఆధ్వర్యంలో సెప్టెంబరు ఒకటిన నిర్వహించే ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. యూఎస్‌పీసీ జనగామ జిల్లా ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర నాయకులు టి.లింగారెడ్డి, కే.సోమ శేఖర్, డి.శ్రీనివాస్, కే.భోగేశ్వర్, ఎ.శ్రీనివాసరెడ్డిలు హాజరై ప్రసంగించారు. రాష్ట్ర నాయకులు టి.లింగారెడ్డి మాట్లాడుతూ మూడు దశల పోరాట కార్యక్రమాలకు పిలుపు నిచ్చిన నేపథ్యంలో జులై నెలలో మండల స్థాయిలో, ఆగస్ట్ 12న జిల్లా స్థాయి ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు చేపట్టినప్పటికి సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం ముందుకు రాకపోవడంతో ఛలో హైదరాబాద్ తలపెట్టడం జరిగిందన్నారు. పీఆర్సీ కమిటీ నియమించి జూలై ఒకటి నుండి ఐఆర్ చెల్లించాలి అని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలపై ప్రభుత్వం చిన్న చూపు చూస్తూ అనేక సమస్యలను పెండింగ్‌లో ఉంచడం సరికాదన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిన సిపియస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ లో మొదటి పీఆర్సీలో దాదాపు మూడు సంవత్సరాల కాలాన్ని వృథా చేసి ఉద్యోగ ఉపాధ్యాయులను దారుణంగా మోసం చేసారని అన్నారు. జులై నెలలో కొత్త పీఆర్సీ కమిటీ వేయాల్సి ఉండగా ఇదిగో అదిగో అంటూ వాయిదా వేయడం సరి అయింది కాదన్నారు.



యూఎస్‌పీసీ రాష్ట్ర నాయకులు డి.శ్రీనివాస్,కే.సోమశేఖర్, కే.బోగేశ్వర్, ఎ.శ్రీనివాస్‌రెడ్డిలు మాట్లాడుతూ విద్యారంగాన్ని బలోపేతం చేస్తాం కామన్ స్కూల్ విధానం అమలు చేస్తాం, కామన్ సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరిస్తాం అని చెప్పిన ఆనాటి ఉద్యమ నాయకుడు అయిన నేటి ముఖ్యమంత్రి ఏ ఒక్క సమస్య పరిష్కరించలేదన్నారు. పాఠశాల విద్యలో కేవలం1002 గురుకులాలు స్థాపించి ఆ విద్యార్థులకే నాణ్యమైన విద్య అందిస్తూ మిగతా 20 లక్షల విద్యార్థులు చదువుకునే పంచాయతీరాజ్, ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలను ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. పాఠశాలల్లో 20వేల వరకు ఖాళీలు ఉన్నప్పటికీ వాటిని నింపకుండా నాణ్యమైన విద్యను పేదలకు అందకుండా చేస్తున్నారన్నారు. సంపన్న రాష్ట్రంగా చెప్పుకునే తెలంగాణ ప్రభుత్వం ఉపాధ్యాయ ఉద్యోగ వర్గాలకు చెల్లించవలసిన జీపీఎఫ్, తెలంగాణ జీవిత బీమా, మెడికల్ బిల్లులు, సరెండర్ లీవు తదితర బిల్లులు నెలల తరబడి చెల్లించకుండా ఆర్థికంగా వేదించడం శోచనీయం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని లేకపోతే ఉద్యోగ ఉపాధ్యాయుల ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సమావేశ అధ్యక్ష వర్గం జిల్లా కమిటీ నాయకులు ఎ.శ్రీనివాస్ రావు, బి.లక్ష్మయ్య, వి.దివాకర్ రెడ్డి, చాడ రవిలు మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు చేపట్టాలని, స్కూల్ అసిస్టెంట్లకు జూనియర్ లెక్చరర్ ప్రమోషన్ 40శాతం కోట పునరుద్ధరించాలని, నూతన జిల్లాలకు డీఈవో, మండలాలకు ఎంఈఓ పోస్టులు మంజూరు చేయాలని, ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించిన 5571 పిఎస్ హెచ్ఎం పోస్టులు మంజూరు చేయాలని, ఉద్యోగులపై భారం పడకుండా ఈహెచ్ఎస్‌ను సమర్థవంతంగా అమలు చేయాలని, గురుకుల, మోడల్, కేజీబీవీ ఉద్యోగ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు మెడికల్ రీయంబర్స్‌మెంట్ సదుపాయం కల్పించాలని, జీవో 317 కారణంగా స్థానికతను కోల్పోయిన ఉపాధ్యాయుల సొంత జిల్లాలకు బదిలీ చేయాలని, పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల సప్లిమెంటరీ బిల్లులకి నగదు చెల్లించాలని, ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలి, అంతవరకు విద్యా వాలంటీర్లను నియమించాలని, 398 స్పెషల్ టీచర్ సర్వీస్ నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయ కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలు ఇవ్వాలని, అన్ని పాఠశాలల్లో పారిశుద్ధ్య కార్మికులను, బోధనేతర పోస్టులను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుయస్పిసి, నాయకులు పి.చంద్రశేఖర్ రావు, ఎస్ఎస్ రాజు, యాదయ్య, సుదర్శనం, హరిలాల్, కే.యాదగిరి, అంకుషావలి,వై.వజ్రయ్యతో పాటు లక్ష్మణ్‌జి, గణేష్, రాజ రెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జనగామ టికెట్ నాగపురి కిరణ్ కుమార్ గౌడ్‌కు ఇవ్వాలి

గౌడ సంఘం నాయకుల డిమాండ్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



రాబోయే ఎన్నికలలో జనగామ నియోజకవర్గంలో అత్యధిక జనాభా కలిగిన గౌడ సామాజిక వర్గానికి చెందిన నాగపురి కిరణ్ కుమార్ గౌడ్‌కు ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని ఆదివారం స్థానికంగా జరిగిన గౌడ సంఘం నాయకుల సమావేశం డిమాండ్ చేసింది. గోపా జనగామ జిల్లా అధ్యక్షుడు మేకపోతుల ఆంజనేయులు గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గోపా వ్యవస్థాపక అధ్యక్షులు కన్నా పరశురాములు గౌడ్, గోపా రాష్ట్ర కార్యదర్శి కుర్రంల యాదగిరి గౌడ్, తరిగొప్పుల ఎంపీపీ హరిత సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ గౌడ సామాజిక వర్గానికి చెందిన కిరణ్ కుమార్ గౌడ్‌ను అభ్యర్థిగా కేటాయిస్తే అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని, లేని పక్షంలో గౌడ కులస్తులు అందరం ఏకమై పార్టీ అభ్యర్థిని ఓడిస్తామని ఏకగ్రీవ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. ఉమ్మడి వరంగల్ జిల్లా గౌడ సంఘాల జేఏసీ చైర్మన్ చిర్ర రాజుగౌడ్ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరుపేదలకు ఏ సమస్య వచ్చిన ఆపదలో ఆదుకుంటున్న నాగపూరి కిరణ్ గౌడ్‌ను ఖచ్చితంగా బీఆర్ఎస్ అభ్యర్థిగా ఖరారు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు తీగల సిద్దు గౌడ్, మెరుగు బాల్రాజ్ గౌడ్, మాజీ ఎంపీటీసీ దూడల సిద్దయ్య గౌడ్, వేముల లక్ష్మణ్ గౌడ్, మాజీ ఎంపీపీ బైరగోని యాదగిరి గౌడ్, గౌడ సంఘం నాయకులు నామాల శ్రీనివాస్ గౌడ్, గోపా కార్యదర్శి బూరుగు శ్రీనివాస్ గౌడ్, గోపా ఉపాధ్యక్షులు, మాచర్ల ప్రభాకర్ గౌడ్, గోవర్ధనగిరి గ్రామానికి చెందిన గర్వాంధుల అశోక్‌గౌడ్, నియోజకవర్గ గౌడ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

జర్నలిస్టుకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-కురవి



మండలంలోని తట్టుపల్లి గ్రామానికి చెందిన జర్నలిస్ట్ కొప్పుల శ్రీనివాస్ విధి నిర్వహణలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో తీవ్ర అనారోగ్యానికి గురికావడంతో తోటి జర్నలిస్టుల సహాయంతో ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కి తరలించారు. పరీక్షించిన వైద్యులు హృదయ నాళాల్లో సమస్య ఉందని రెండు స్టంట్‌లు వేయాలని సుమారు రూ 2.50 లక్షల వరకు ఖర్చు అవుతుందని తెలపడంతో విషయం తెలుసుకున్న తెలంగాణ వర్కింగ్ యూనియన్ జర్నలిస్ట్ (ఐజేయూ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్ వారి కుటుంబానికి చేయూతగా వారి వంతు సహాయ సహకారాలు అందిస్తూనే 24 గంటల సమయంలోపే దాతల సహాయ సహకారాలతో విరాళాల రూపంలో రూ.1.55 000 రూపాయలు సేకరించారు. శనివారం జర్నలిస్ట్ మండల నాయకులతో కలిసి ఖమ్మం ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న జర్నలిస్టును పరామర్శించారు. సేకరించిన విరాళాలను జర్నలిస్ట్ భార్యకు అందించి అధైర్యపడవద్దని, జర్నలిస్టుల పక్షాన అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆర్థిక సహాయం అందించిన దాతలకు, జర్నలిస్టులకు శ్రీనివాస్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు నాయకులు అనుగోజు పూర్ణచందర్, బేతమల్ల సహదేవ్, ప్రమోద్, గుంటి సురేష్, భారతపురం వీరన్న, మలిశెట్టి వేణు, బాలు నాయక్, మహేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

అస్తిత్వం కోసమే అవాక్కులు చివాక్కులు

ప్రజల విశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్, బీజేపీలు
అభివృద్ధి ఆత్మవిశ్వాసంతో ముందుకెళుతున్న బీఆర్ఎస్
జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి

నవతెలంగాణ-జనగామ

అస్తిత్వం కోసమే బీజేపీ, కాంగ్రెస్ నాయకులు అవాక్కులు, చివాక్కులు మాట్లాడుతున్నారని జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి అన్నారు. ఆదివారం జనగామ బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జెడ్పీ చైర్మన్ పాకాల సంపత్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా 115 నియోజకవర్గాల్లో అభ్యర్థులను ధైర్యంతో సీఎం కేసీఆర్ ప్రకటించారన్నారు. కానీ పోటీ చేసేందుకు బీజేపీ, కాంగ్రెస్‌లకు అభ్యర్థులు కరువయ్యారన్నారు. సీఎం కేసీఆర్ పై బీజేపీ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ ప్రజాదరణ కోల్పోయి అభివృద్ధిని చూసి ఓర్చుకోలేక కేసీఆర్ పైఅజ్ఞానంగా మాట్లాడారన్నారు. 9 ఏళ్ల పాలనలో ప్రజలకు అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో అమలుపరుస్తున్న పథకాలు కాంగ్రెస్ బీజేపీలకు దమ్ము ధైర్యం ఉంటే మీ పాలిత రాష్ట్రాలలో అమలు పరచాలన్నారు. నేటికీ కాంగ్రెస్ బిజెపి పార్టీలు కుమ్ములాటలతో అభ్యర్థులు కరువై ప్రకటించలేని దౌర్భాగ్య పరిస్థితి ప్రతిపక్ష పార్టీలదని ఆరోపించారు. ముచ్చటగా



మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. జనగామలో అభ్యర్థి ఎంపిక సీఎం కేసీఆర్ నిర్ణయమే శిరోధార్యమని పార్టీ ప్రతిష్టకు భంగం కలగకుండా గెలుపు కోసం కృషి చేయాలన్నారు. పార్టీ నిర్ణయాన్ని అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున, కౌన్సిలర్లు బండ పద్మ, పేర్ని స్వరూప, పగిడిపాటి సుధా-సుగుణాకర్ రాజు, తాళ్ల సురేష్ రెడ్డి, జెడ్పి కోఆప్షన్ సభ్యులు ఎండి గౌస్, బీఆర్ఎస్ నాయకులు ఎండి అబ్బాస్ కొండ మధుసూదన్ రెడ్డి, బండ యాదగిరి రెడ్డి, కృష్ణారెడ్డి, మహేందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ సీనియర్ నాయకులు నాగేశ్వరరావు మృతి

నవతెలంగాణ-బయ్యారం



సీపీఐ సీనియర్ నాయకులు, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు మద్దుకూరి నాగేశ్వరరావు(84) మరణం పార్టీకి తీరని లోటని సీపీఐ మండల కార్యదర్శి సారిక శ్రీను అన్నారు. ఈ సందర్భంగా మండల సమితి తరుపున విప్లవ జోహార్లు అర్పించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఆయన చేసిన పోరాటం మరువలేనిదని, కృష్ణా జిల్లా పెనమలూరు తాలూకా చోడవరం గ్రామంలో మద్దుకూరి వెంకయ్య, మద్దుకూరి బాపమ్మ దంపతులకు 1940లో జన్మించారని, 1964 సంవత్సరంలో సీపీఐ సభ్యత్వం తీసుకొని చేరినారని, నాడు వ్యవసాయం చేసుకుంటూ పార్టీకి సేవలు చేశారని, పార్టీ తరపున ఇళ్ల స్థలాల కోసం భూ పోరాటాలు అనేక ఉద్యమాలు నిర్వహించారని తెలిపారు. భూ పోరాటాల సందర్భంగా ఆయన మీద ఏడు కేసులు పెట్టారని, శిక్ష జైలు శిక్ష అనుభవించారని తెలిపారు. పార్టీ ఆయన చేసిన సేవలను గుర్తించి 2011 సంవత్సరంలో రాష్ట్ర పార్టీ కార్య వర్గం ఆయనను సన్మానించడం జరిగిందని, ఆ తర్వాత అప్పటి ఖమ్మం జిల్లా బయ్యారం గ్రామంలో ఉన్నారని, బయ్యారంలో ఉక్కు పరిశ్రమ సాధన కోసం, బయ్యారం ప్రజా సమస్యల పై పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ చేసిన ప్రతి పోరాటంలో ఆయన పాల్గొన్నారని, ఆయన మరణం భారత కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని, ఆయన కలలుగన్న సమ సమాజ స్థాపన కోసం భారత కమ్యూనిస్టు పార్టీగా ముందుండి ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు.

నాగేశ్వరరావుకు ఘన నివాళులు...

మద్దుకూరి నాగేశ్వరరావు పార్థివ దేహం పై జిల్లా కార్యదర్శి విజయసారథి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగేశ్వరావు మరణం భారత కమ్యునిస్టు పార్టీకి తీరని లోటన్నారు. ఆయన కలలుగన్న సమ సమాజ స్థాపన కోసం భారత కమ్యునిస్టు పార్టీగా ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కట్టెబోయిన శ్రీనివాస్, మండల కార్యదర్శ సారిక శ్రీను, కలింగరెడ్డి, స్వామి, లోకేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తూ దరఖాస్తు అందజేత

నవతెలంగాణ-బయ్యారం



జరగబోయే సాధారణ శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున ఇల్లందు నియోజకవర్గ టికెట్ కోసం మండలంలోని భీమ్లా తండ గ్రామ నివాసి మాలోత్ ఉదయ్ సింగ్ దరఖాస్తు చేసుకున్నారు. మండలంలోని ఏజెన్సీ ఏరియా వ్యక్తి టికెట్ రేసులో ఉండడం ఇదే తొలిసారి. మాలోతు ఉదయ్ సింగ్ ఏఐసీసీ పర్యవేక్షణలో జరిగే శిక్షణ కార్యక్రమంలో భాగంగా దేశంలోని వివి ధ ప్రాంతాలలో రాష్ట్రాలలో నాలుగైదు మాసాలుగా తిరిగి శిక్షణ తీసుకోవడం జరి గింది. శిక్షణలో భాగంగా రాహుల్ గాంధీ కోర్ టీం సభ్యులతో నిత్యం అందుబా టులో ఉంటూ జూమ్ మీటింగ్‌లలో పాల్గొంటూ తర్ఫీదు పొందడం జరిగింది. మాలోత్ ఉదయ్ సింగ్ రైతు కుటుంబ నేపథ్యం ఉంది. ఇల్లందు నియోజకవర్గ చరిత్రలో ఇప్పటివరకు గార్ల, బయ్యారం నుంచి ఏ ఒక్క రాజకీయ పార్టీ కూడా టి కెట్ ఇచ్చిన దాఖలాలు లేవు. ఇప్పటి వరకు ఇల్లందు నియోజకవర్గంలో రెండు సార్లు కాంగ్రెస్ గుర్తుపై గెలిచిన ఇద్దరు పార్టీలు మారిపోయారని అన్నారు.

50 ఏళ్లు ఏం చేయనోళ్లు.. ఇప్పుడేం చేస్తారు...

కాంగ్రెస్, బీజేపీ మాయ మాటలు నమ్మి మోసపోవద్దు - మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే లక్ష్యం - మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-పెద్దవంగర

యాభై ఏళ్లు అధికారం ఇస్తే ఏమీ చేయనోళ్లు ఇప్పుడొచ్చి ఏం చేస్తారు? కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాయమాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దు' అని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సాయి గార్డెన్‌లో దంతాలపల్లి రేణుక అధ్యక్షతన శ్రీ తులసి మండల సమాఖ్య 7వ వార్షికోత్సవ మహసభను నిర్వహించారు. మంత్రి ఎర్రబెల్లి ముఖ్య అతిథిగా హాజరై, ఎంపీపీ ఈదురు రాజేశ్వరితో కలిసి ప్రసంగించారు. 67 ఏళ్ల పాలనలో 50 ఏళ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రజలను ఏనాడూ పట్టించుకోలేదని, అలాంటి వారు వచ్చి నేడు మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. పదిసార్లు అవకాశం ఇస్తే కాంగ్రెస్ నేతలు ఏం చేశారని నిలదీశారు. కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో లేని ప్రజా సంక్షేమ పథకాలను సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో గతంలో నాపై పోటీకి వచ్చిన వాళ్ళు తర్వాత ఎన్నికల్లో మళ్లీ కనిపించిన దాఖలాలు లేవని ఎద్దేవా చేశారు. ఎర్రబెల్లి ట్రస్టు ద్వారా నా కుటుంబం అంతా నియోజకవర్గ ప్రజల కోసమే కష్ట పడుతున్నాం. సొంత నిధులు ఖర్చు చేస్తున్నాం. ప్రజల



కోసం ఎంత చేయడానికి అయినా నేను సిద్ధంగా ఉన్నాను. మీ ఆదరాభిమానాలు కావాలి. మీరు కేసీఆర్‌కు నాకు అండదండగా నిలవాలని మహిళలకు మంత్రి పిలుపు నిచ్చారు. అనంతరం శ్రీ తులసి మండల మహిళా సమాఖ్యలోని 114 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా 7 కోట్లు, సమాఖ్య సంఘంలోని 50 స్వయం సహాయక సంఘాలకు స్త్రీ నిధి బ్యాంకు ద్వారా రూ. 2 కోట్ల చెక్కులను మంత్రి ఆయా సంఘాలకు పంపిణీ చేశారు.

సెప్టెంబర్ 8న తొర్రూరులో మెగా జాబ్ మేళా...

వచ్చే నెల 8న తొర్రూరులో మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నాను. చదువుకున్న వాళ్ళంతా ఇందుకు సిద్ధం కావాలి. మీకు సంబంధిత వివరాలను కూడా త్వరలోనే అందిస్తామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా యువత యువకులు మెగా జాబ్ మేళాకు హాజరై ఉపాధి పొందాలని మంత్రి ఎర్రబెల్లి పేర్కొన్నారు.

కుటుంబ సమ్మతంగా వల్మిడికి రావాలి...

వచ్చే 4న వల్మిడి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి విగ్రహాల పునఃప్రతిష్టాపన, దేవాలయ పునః ప్రారంభోత్సవాలకు సకుటుంబ సపరివార సమేతంగా తరలి రావాలని మంత్రి మహిళలకు విజ్ఞప్తి చేశారు. వల్మిడి ఆలయాన్ని ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట మాదిరిగా అభివృద్ధి చేసినట్లు మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు వెనుకదాసుల లక్ష్మీ రామచంద్రయ్య శర్మ, గాజుల శోభ ప్రసాద్ రావు, సలిదండి మంజుల సుధాకర్, జాటోత్ చిలకమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు అనురాధ, ఎర్ర సబిత వెంకన్న, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, మండల సీనియర్ నాయకులు శ్రీరామ్ సుధీర్, ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్ కుమార్ ముత్తినేని శ్రీనివాస్, ఏపీడీ డాక్టర్ వెంకట్, ప్రాజెక్ట్ మేనేజర్ రవీందర్ రావు, మల్లికార్జున చారి, జ్ఞానేశ్వర చారి, డీపీఎం శ్రీనివాస్, ఏపీఎం నరేందర్ కుమార్, తహశీల్దార్ వీరగంటి మహేందర్, ఆర్ఐ భూక్యా లష్కర్, సీసీలు సుధాకర్, సుజాత, నిమ్మల శ్రీనివాస్, అనపురం రవి గౌడ్, ఎండీ ముజీబ్, అనిల్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



ఎంబీబీఎస్ డాక్టర్ ఉదయ్ కిరణ్‌కు సన్మానం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండలంలోని అమీనాపురం గ్రామంలో మానుపాటి ఎల్లస్వామి, నీలమ్మ కుమారుడు డాక్టర్ మానుపాటి ఉదయ్‌కిరణ్ పటాన్‌చెరువులోని మహేశ్వరి మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ పూర్తిచేసి పట్టా తీసుకొని మొదటిసారి అమీనాపురం గ్రామం రాగా పిఏసిఎస్ వైస్ చైర్మన్ అంబటి మహేందర్ రెడ్డి గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ ఉదయ్‌కిరణ్, వారి తల్లిదండ్రులను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈసందర్భంగా అంబటి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్లస్వామి ఆటో నడుపుకుంటూ తన కొడుకును ఎంబీబీఎస్ చేయడం హర్షించదగ్గ విషయం అని, చదువుకునే విద్యార్థులకు పేదరికం అడ్డు కాదని, పట్టుదల ఉంటే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు అని ఇది ఒక నిదర్శనమన్నారు. ప్రతి విద్యార్థి ఇలాంటి వారిని చూసి కష్టపడి చదివి తల్లిదండ్రులకు, గ్రామానికి పేరు తెచ్చే విధంగా ఉండాలని అదేవిధంగా ఉదయ్ కిరణ్ ఎంఎస్ చేసిన తర్వాత గ్రామీణ ప్రాంతంలో హాస్పిటల్ పెట్టి పేద ప్రజలకు సేవ చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సామ సుధాకర్ రెడ్డి, పందుల ఆనంద్, జన్ను కట్టయ్య, ఇనుముల కరుణాకర్, పోతుల రవి, కొనకటి మహేందర్, సామ శ్రీనివాస్, కొడాలి నాగేంద్రబాబు, అమ్మరాజు రాజు, వంతడుపుల సమ్మయ్య, మడుపు సూర్యం, సింగిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

సోమయ్య మరణం పార్టీకి తీరని లోటు

నవతెలంగాణ-కొడకండ్ల



సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త భాగి సోమయ్య అకాల మరణం పార్టీకి తీరంలోని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధారావత్ సురేష్ నాయక్ అన్నారు. మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన సోమయ్య సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తగా పార్టీని బలోపేతం చేశారని, ఆయన మృతి పార్టీకి తీరని లోటని ఆదివారం ఆయన భౌతిక గాయంపై పూలమాలవేసి ఆ కుటుంబానికి సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఆ కుటుంబానికి రెండు దండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సోమ నరసయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షులు కలీం, మొండ్రాయి గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చ మల్లేష్, లక్ష్మక్కపెల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు జంపాల శ్రీనివాస్, కొడకండ్ల పట్టణ అధ్యక్షుడు రవీందర్ పాల్గొన్నారు.

మృతి చెందిన కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని భగ్న తండ గ్రామంలో ఇటీవల మృతి చెందిన గుగులోతు పంతులు మృతదేహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించినట్లు కాంగ్రెస్ పార్టీ మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి కుటుంబానికి అండగా ఉండి నా వంతు సహాయం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధికార ప్రతినిధి కుమ్మరికుంట్ల మౌనేందర్, ఓబీసీ మండల అధ్యక్షులు వరిపెల్లి పూర్ణచందర్, మైనార్టీ మండల నాయకులు ఎండి మౌలానా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆకుల కొమురెల్లి, ఆకుల నరసయ్య, భూక్య మోహన్, గుగులోతు లాల్ తదితరులు పాల్గొన్నారు.

నేటి ప్రజావాణి రద్దు : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

గ్రీవెన్స్ డే సందర్భంగా సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ సిహెచ్.శివ లింగయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పాలకుర్తి మండలం వల్మీడీ గ్రామంలో సెప్టెంబర్ 4న ముఖ్యమంత్రి పర్యటన, స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటర్ నమోదు కార్యక్రమం నేపథ్యంలో జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించినందున వారు క్షేత్రస్థాయి పర్యటనలో ఉండడంతో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ఈనెల 28న నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు, ప్రజలు సోమవారం కలెక్టరేట్‌కు రావద్దని ఆయన కోరారు.

జేపీఎస్‌ల పనితీరును పరిశీలించిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ-పెద్దవంగర



మండలంలో పని చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ప్రొబేషనరీ పీరియడ్ పూర్తి కావడంతో జేపీఎస్ ల క్రమబద్ధీకరించేందుకు క్షేత్రస్థాయిలో వారి పనితీరును ఆదివారం మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్ పరిశీలించారు. మండల పరిధిలోని 13 గ్రామాల్లో జేసీ పర్యటించి, గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న రికార్డులు, పల్లె ప్రకృతి వనాలు, నర్సరీలు, సెగ్రిగేషన్ షెడ్ తదితర వాటిని పరిశీలించి, కార్యదర్శుల పని తీరును అంచనా వేశారు. కార్యదర్శుల సర్వీసును క్రమబద్ధీకరించేందుకు నిర్దేశిత ఫార్మాట్లో మార్కులు వేసి, ప్రభుత్వానికి అధికారులు నివేదికను పంపనున్నారు. జాయింట్ కలెక్టర్ వెంట తహశీల్దార్ వీరగంటి మహేందర్, ఎంపీఓ సత్యనారాయణ, ఆర్ఐ భూక్యా లష్కర్, ఆయా గ్రామాల సర్పంచులు, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల ఏర్పాట్ల పరిశీలన

నవతెలంగాణ-నెల్లికుదురు



మండలంలోని పోలింగ్ కేంద్రం నెంబర్ 132, 133, 134, 137 వ పోలింగ్ కేంద్రమైన నైనాల జామ తండా నెల్లికుదురు సంబంధించిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి పరిశీలించినట్లు మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్ రాజు తెలిపారు. మండలంలోని నెల్లికుదురు నైనాల జామతండా పోలింగ్ స్టేషన్‌లలో తహసిల్దార్ కోడి చింతల రాజుతో కలిసి బూతు లెవెల్ అధికారులకు పోలింగ్ కేంద్రంలో ఎలా ఉండాలి 18 సంవత్సరాలు పైబడిన వారు ఓటు హక్కును ఏ విధంగా నమోదు చేసుకోవాలి ఒక పోలింగ్ స్టేషన్ నుంచి మరొక పోలీస్ స్టేషన్‌కు ఏ విధంగా మార్పిడి చేసుకోవచ్చు ఒక నియోజకవర్గాల నుంచి మరొక నియోజకవర్గానికి ఏ ఫామ్ పూరించాలి పేర్లు తప్పపడితే ఏ ఫామ్ పూరించాలి అనే విషయాలపై తగు సూచనలు చేసినట్లు తెలిపారు. బూతు లెవెల్ అధికారులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి ఏలాంటి ఇబ్బందులు లేకుండా జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. పరిశీలించిన అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చెందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పోలింగ్ కేంద్రాల బిఎల్వోలు ఉన్నారు.

గ్రామపంచాయతీల్లో పర్యటించిన అధికారులు

నవతెలంగాణ-నెల్లికుదురు



మండలంలోని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు విధులు నిర్వహిస్తున్న గ్రామపంచాయతీలను సందర్శించి ఆయా గ్రామాలలో వైకుంఠధామం, పల్లె ప్రకృతి వనం, డంపింగ్ యార్డ్, గ్రామ పంచాయతీ రికార్డులను పరిష్కరించే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్ రాజ్, జెడ్పి సిఈఓ నర్మదా, తహసీల్దార్ కోడిచింతల రాజు, ఇన్చార్జి ఎంపీడీవో బండారు పార్థసారధి తెలిపారు. ఆదివారం ఆయా గ్రామాలలో మండలంలోని మూడు టీములుగా ఏర్పడి జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నిర్వహిస్తున్న గ్రామపంచాయతీలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి ఎలా ఉంది..? వారి నిర్వహిస్తున్న విధులు ఎలా ఉన్నాయి..? ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ఏ విధంగా అమలు చేశారు..? అనే వాటిపై ఆరా తీశారు జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేసేందుకు వారి గ్రామాలను తనిఖీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నిర్వహిస్తున్న వివిధ గ్రామాలలో గ్రామపంచాయతీ రికార్డులను అన్నింటిని పరిశీలించారు. గ్రామాలకు సంబంధించిన వాటిపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఉచిత డ్రైవింగ్ లైసెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి ఉచిత డ్రైవింగ్ లైసెన్స్‌ను గ్రామాల్లోని యువకులు సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు చిదురాల చంద్రయ్య అన్నారు. ఆదివారం మండలంలోని చీకటాయపాలెం గ్రామంలో ఉచిత లైసెన్సులు అందజేశారు. లైసెన్సులు పొందిన వారు 30 రోజుల్లోపు ఒరిజినల్ కార్డు వస్తుందని అప్పటిదాకా ఈ లైసెన్స్ ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బూర్గుల సరోజన వెంకన్న, గ్రామ బీఆర్ఎస్ నాయకులు తండా కిష్టయ్య, ఎంపిటిసి వేల్పుగొండ అలివేలు సోమన్న, మనోజ్, కిషోర్, బూర్గుల వెంకటయ్య, సంద్ర రాములు, ఏల్పు గొండ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీకి జెడ్పీటీసీ రాజీనామా

నవతెలంగాణ-నరసింహులపేట



మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ఆదివారం స్థానిక బీఆర్ఎస్ పార్టీ జెడ్పీటీసీ సంగీత బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు విలేకరుల సమావేశంలో ఆమె తెలిపారు.ఆదివారం ఖమ్మం జిల్లా బహిరంగ సభలో కమలం పార్టీలోకి చేరినట్లు ఆమె తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో గత ప్రభుత్వాలు గిరిజనులను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూశాయని, ఇప్పటికీ గిరిజనులను సంక్షేమ పథకాల పేరుతో మభ్యపెడుతూనే ఉన్నారని ధ్వజమెత్తారు. గిరిజనుల అభివృద్ధికై వారి సమస్యల పరిష్కారానికి బీజేపీ చేస్తున్న కార్యక్రమాలలో శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని సంగీత అన్నారు.తనను గుర్తించి, గిరిజన మోర్చా కార్యవర్గంలో అవకాశం కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్ నాయక్‌కు, సహరించిన జిల్లా అధ్యక్షుడు వద్దిరాజు రామచందర్ రావుకు,జిల్లా ఇంచార్జి కట్టా సుధాకర్ రెడ్డిలకు జిల్లా కార్యవర్గానికి, తనను ఆదరిస్తున్ననాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షులు వద్దిరాజు రామచంద్ర రావు, బీజేపీ జిల్లా ఇంచార్జి కట్టా సుధాకర్ రెడ్డి, చీకటి మహేష్ పాల్గొన్నారు.

అంగన్వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలి

సీఐటీయూ అంగన్వాడీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు సరోజా

నవతెలంగాణ-కురవి

అంగన్వాడీలకు రిటైర్మెంట్స్ బెనిఫిట్స్ రెండు లక్షల రూపాయలతో పాటు, కనీస వేతనం అమలు చేయాలని సీఐటీయూ అంగన్వాడీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు సరోజా ఆదివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్‌తో పాటు టీచర్లకు ఒక లక్ష రూపాయలు, హెల్పర్లకు యాభై వేల రూపాయలు, మినీ కేంద్రాలను మెయిన్ కేంద్రాలుగా మారుస్తామని ప్రకటించినప్పటికీ రిటైర్మెంట్ బెనిఫిట్స్ పైన ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. గత ఆగస్టు 18న అంగన్వాడీ సంఘాలతో జరిగిన జాయింట్ సమావేశాలలో ప్రభుత్వం ఇచ్చిన హామీలకు భిన్నంగా ప్రభుత్వం ప్రకటనలు చేయడం దుర్మార్గమని, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే పరిశీలించి ఇచ్చిన హామీ ప్రకారం రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు ఉద్యోగ భద్రతతో పాటు కనీస వేతనం రూ.26000 రూపాయలు చెల్లించి పెండింగ్లో ఉన్న టీఏ,డీఏలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అంగన్వాడీ టీచర్లకు సకాలంలో వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇప్పటికైన ప్రభుత్వం తక్షణమే స్పందించి అంగన్వాడీలకు ఇచ్చిన హామీలతో పాటు, కనీస వేతనాలు అందించే ప్రక్రియా వెంటనే అమలు చేయాలని, లేని పక్షంలో అంగన్వాడీల ఆధ్వర్యంలో పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు సొసైటీ చైర్మన్ విరాళం

నవతెలంగాణ-పర్వతగిరి



గ్రామ అంబేద్కర్ యువజన నాయకులు అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కొరకు పర్వతగిరి సొసైటీ చైర్మెన్ మోట పోతుల మనోజ్ కుమార్ తన వంతుగా సహాయం చేశారు. ఈకార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ బొట్ల కిష్టయ్య, బొట్ల కనకరాజు, జిల్లా ధర్మయ్య, డాక్టర్ శ్రీనివాస్, బొట్ల భాస్కర్, చిన్నపెల్లి శ్రీనివాస్, అర్షం కుమార్, బొట్ల కుమార్, ఒగ్గు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ- నెక్కొండ



మండలంలోని మహబూబ్ నాయక్ తండా గ్రామంలోని మంజూరైన బీటీ రోడ్డు బీటి రోడ్డు నిర్మాణ పనులను రెడ్లవాడ సొసైటీ చైర్మన్ జలగం సంపత్ రావు,ఉప సర్పంచ్ మాలోతు హరిలాల్ తో కలిసి గ్రామ సర్పంచ్ మాలోతు పూర్ణ ప్రారంభించారు. ఎమ్మెల్యే పెద్ది సహకారంతో మారుమూల తండాలకు బీటి రోడ్డు నిర్మాణం చేపట్టడం హర్షించదగ్గ విషయమన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు నెంబరు శ్రీను , రెడ్లవాడ మాజీ సర్పంచ్ అన్నమనేని సంతోష్ కుమార్, డైరెక్టర్ దగ్గు సంతోష్, భూక్యా సురేష్, బాధవతు బాలాజీ, సూపర్వైజర్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

చదువు విద్యార్థిలోని విజ్ఞానాన్ని పెంచాలి

ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ పత్రిక్



నవతెలంగాణ-హసన్‌పర్తి/హనుమకొండచౌరస్తా

చదువు సమాజ హితానికి ఉపయోగపడడమే కాకుండా విద్యార్థిలోని విజ్ఞానాన్ని పెంచాలని ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ పత్రిక్ అన్నారు. మండలంలోని ఎర్రగట్టుగుట్ట ఎస్ఆర్ఐ జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు ఆదివారం చింతగట్టు క్యాంపులో జరిగాయి. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతిభ కలిగిన విద్యార్థులను సన్మానించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం ప్రొఫెసర్ డాక్టర్ పత్రిక్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సంస్కారం, క్రమశిక్షణను అలవర్చుకోవచ్చని తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపర్చుకొని చదువులో ఉన్నతంగా రాణించాలన్నారు. మనం చదువుకున్న చదువు సమాజ హితం కోసమే కాకుండా భవిష్యత్తు తరాలకు మార్గదర్శకం కావాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఐ చైర్మెన్ శోభారెడ్డి, ప్రిన్సిపాల్ జక్కుల రాజుయాదవ్, డైరెక్టర్లు గట్టయ్య, నూనావత్, శ్రీనివాస్, రవీందర్‌రెడ్డితో పాటు భోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కౌండిన్య గౌడ పరపతి సంఘం చేయూత



నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని అన్నారం షరీఫ్ గ్రామానికి చెందిన బాల్లె మల్లయ్య ఇటీవల అనారోగ్యం తో మతి చెందగా ఆ కుటుంబానికి కౌండిన్య గౌడ పరపతి సంఘం తరుపున ఆ సంఘం అధ్యక్షుడు మరియు తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పట్టాపురం ఏకాంతం ఆధ్వర్యం లో ఆదివారం ఆ సంఘం సభ్యులతో కలిసి రూ.లు 10 వేలు ఆర్థిక సాయం చేసి వారి కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌండిన్య గౌడ పరపతి సంఘం ఉపాధ్యక్షుడు రంగు జనార్దన్ గౌడ్, సంఘం గౌరవ సలహాదారులు తీగల వీరస్వామి, వీరగాని సాంబయ్య, జనగాం లక్ష్మణ్, జక్కుల మదు, పూజారి రామలింగం,కర్నాటక నరసింగం,కాంతయ్య,అన్నారం షరీఫ్ గ్రామ సొసైటీ చైర్మన్ గాడిపల్లి శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యాలను చేరుకోవాలంటే పట్టుదలతో కృషి చేయాలి



నవతెలంగాణ-హనుమకొండచౌరస్తా

విద్యార్థులు తము ఏర్పరచుకున్న లక్ష్యాలను చేరుకోవాలంటే పట్టుదలతో కృషి చేయాలని సిపి రాజు కొయ్యాలా సూచించారు. శ్రీ మేధావి జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే సెలబ్రేషన్స్ భీమారంలోని తులసి గార్డెన్స్ లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపి కొయ్యాల రాజు హాజరై విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. విద్యా సంస్థ డైరెక్టర్లు సీపీ శశి, నరేందర్ కందగట్ల మాట్లాడుతూ గడిచిన సంవత్సరకాలంలో శ్రీ మేధావి విద్యాసంస్థలు ఉన్నతమైన ఫలితాలు సాధించాలని రాబోయే రోజుల్లో ఐఐటి నిట్ పరీక్షలకు శ్రీ మేధావి చిరునామాగా మారనుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలంటే ఏర్పరచుకున్న లక్ష్యాలను ఎప్పటికప్పుడు గుర్తు చేసుకుంటూ క్రమశిక్షణతో ముందుకు పోవాలని అన్నారు. తల్లిదండ్రుల ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్క విద్యార్థి కషి చేయాలని సూచించారు. ప్రతి విద్యార్థి సత్ప్రవర్తనతో మెదులుతూ ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో శ్రీ మేధావి ప్రిన్సిపల్ గంప రవికుమార్, అధ్యాపకులు రమేష్, సతీష్, శ్రీధర్, సతీష్, నరేష్, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఇంటర్ ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్స్

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాలలో 2023 - 24 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ, బైపీసీ కోర్సులలో మిగిలి ఉన్న ఖాళీలను సోమవారం స్పాట్ అడ్మిషన్ ద్వారా భర్తీ చేస్తున్నట్లు ప్రిన్సిపాల్ సుభాషిని దేవి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన బాలికలు సోమవారం రోజున తమ ధ్రువీకరణ పత్రాలతో నేరుగా కళాశాలకు వచ్చి స్పాట్ అడ్మిషన్ పొందాలని ప్రిన్సిపల్ తెలిపారు.

మాజీ ఎంపీటీసీకి ఎంపీపీ పరామర్శ

నవతెలంగాణ-ఖానాపురం



మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ బోడ పూలు ప్రమాద వశాత్తు ద్విచక్ర వాహనం పై నుండి పడి తీవ్ర గాయాలు అయ్యాయి. చికిత్స అనంతరం స్వగృ హానికి చేరుకున్నారు. విషయం తెలిసిన ఎంపిపి వేములపల్లి ప్రకాష్ రావు, ఒడిసి ఎం ఎస్ చైర్మన్ రామస్వామి నాయక్ ఆదివారం వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. వారి వెంట రాగంపేట సర్పంచ్ భాష బోయిన ఐలయ్య సోషల్ మీడియా మండల కన్వీనర్ దాసరి రమేష్, నాయకులు మద్రి రామస్వామి, బోడ దేవా, భోగి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మృతదేహానికి నివాళులర్పించిన నాయకులు

నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని నాజీ తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుగులోతు సేటియా సతీమణి అనారోగ్యంతో మరణించగా ఆదివారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు శాఖమూరి హరిబాబు, పార్టీ నాయకులు మతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. వారి వెంట నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి, మంగళ వారి పేట ఎంపీటీసీ మూడు పూల్ సింగ్. నాజీ తండా గ్రామ పార్టీ అధ్యక్షులు నునావత్ మోహన్ నాయక్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు భూక్య భాను ప్రసాద్, యూత్ నాయకులు భూక్యా అనిల్, గుగులోతు సిరి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బానోత్ కోటి , రమేశ్, గుగులోతు దేసి, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

నిరుపేద కుటుంబానికి పెద్ద కష్టం

బోన్ మారో ట్రాన్స్ ప్లాంట్ వ్యాధితో బాధపడుతున్న కుమారుడు

చికిత్స కు రూ.8 లక్షల ఖర్చు

శస్త్ర చికిత్సకు రూ.12 లక్షల ఖర్చవుతుందని తెలిపిన వైద్యులు

ఆపన్న హస్తం కోసం తల్లిదండ్రుల వేడుకోలు



నవతెలంగాణ-శాయంపేట

ట్రాక్టర్ మెకానిక్ పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్న చిన్న కుటుంబానికి కుమారుడికి వచ్చిన వ్యాధితో పెద్ద కష్టం వచ్చింది. కుమారుడి వ్యాధిని గుర్తించిన తల్లిదండ్రులు హైదరాబాదులోని రెయిన్బో ఆస్పత్రిలో ఇప్పటికే 8 లక్షలు ఖర్చు చేసి వైద్య చికిత్స జరిపించారు. శస్త్ర చికిత్సకు 12 లక్షల కావాలని వైద్యులు తెలపగా, దాతలు ముందుకు వచ్చి ఆపన్న హస్తం అందించి ఆదుకోవాలని తల్లిదండ్రులు వేడుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే... మండలంలోని జోగంపల్లి గ్రామానికి చెందిన సార రాధిక - మహేందర్ దంపతులకు ఇద్దరు కుమారులు కలరు. మహేందర్ వరంగల్ ఆటోనగర్లో ట్రాక్టర్ మెకానిక్ గా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. పెద్ద కుమారుడు రోహిత్ గురుకుల పాఠశాలలో ఏడవ తరగతి చదువుతుండగా ఏడాది మార్చి నెలలో వార్షిక పరీక్షల ముందు నుండి నీరసంగా ఉండడం, పాఠశాలలో మెట్లు ఎక్కలేకపోవడం, జ్వరం ఉండడంతో గమనించిన యజమాన్యం తల్లిదండ్రులకు సమాచారం అందించారు. తల్లిదండ్రులు తమ కుమారుడు హనుమకొండ మాక్స్ కేర్ ఆస్పత్రిలో పరీక్షలు నిర్వహించి రక్తము, ప్లేట్లెట్లు ఎక్కించారు. హైదరాబాదులోని కిమ్స్ ఆస్పత్రికి తీసుకెళ్లాలని వైద్యులు సూచించారు. దీంతో రోహిత్ ను కిమ్స్ ఆస్పత్రిలో చేర్పించగా పరీక్షలు నిర్వహించి బోన్ మారో ట్రాన్స్ ప్లాంట్ వ్యాధితో బాధపడుతున్నారని గుర్తించి చికిత్స చేయించారు. ఆసుపత్రిలోనే 4.50 లక్షలు ఖర్చు కావడంతో, తల్లిదండ్రులకు ఆర్థిక స్థోమత లేక రెయిన్బో ఆస్పత్రిలో చేర్పించారు. వీరి పరిస్థితిని గుర్తించిన తెలంగాణ జాగతి రాష్ట్ర నాయకులు అమ్మ అశోక్ సమాచారాన్ని మంత్రి కేటీఆర్ కు ట్విట్టర్ ద్వారా తెలియజేశారు. దీనిపై స్పందించిన మంత్రి కేటీఆర్ పిఏ ద్వారా నిమ్స్ హాస్పిటల్ లో చేర్పించారు. సర్జరీ కోసం డోనర్ కావాలని 30 రోజులు వేచి చూడడంతో రోహిత్ పరిస్థితి పూర్తిగా క్షీణించింది. దీంతో తల్లిదండ్రులు వెంటనే తమ కుమారుడిని మరల రెయిన్బో ఆస్పత్రికి తరలించారు. ప్లేట్లెట్స్ పూర్తిగా తగ్గిపోవడంతో ప్రతిరోజు 3 ఏసీజీ ఇంజక్షన్లు, రక్తము, ప్లేట్లెట్లు ఎక్కిస్తున్నారు. ప్రతిరోజు 50 వేల ఖర్చు అవుతుందని, ఇప్పటికే వైద్య చికిత్స కోసం అప్పులు తెచ్చి 8 లక్షలు ఖర్చు చేశామని, శస్త్ర చికిత్స కోసం వైద్యులు 12 లక్షల కావాలని తెలియజేసారని, తమ కుమారుని బ్రతికించడానికి దాతలు ఎవరైనా ముందుకు వచ్చి ఆపన్నహస్తం అందించి ఆదుకోవాలని తల్లిదండ్రులు వేడుకుంటున్నారు. ఫోన్ నెంబర్ 9849679771, 9704940317 కు ఫోన్ పే చేసి ఆర్థిక తోడ్పాటు అందించాలని వేడుకుంటున్నారు.

నిరుపేదల సంక్షేమమే సర్కార్ లక్ష్యం: ఎమ్మెల్యే ఆరూరి



నవతెలంగాణ-హసన్‌పర్తి

నిరుపేదల సంక్షేమమే బీఆర్ఎస్ సర్కార్ లక్ష్యమని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. గ్రేటర్ 2వ డివిజన్ పరిధి భగత్‌సింగ్‌నగర్ కాలనీ వరద బాదితులకు బాలవికాస, అమేజాన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో నిత్యావసర కిట్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్‌తోనే నిరుపేదల సంక్షేమం సాధ్యమన్నారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. ఈ కార్యక్రమంలో బాలవికాస ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శౌరెడ్డి, డివిజన్ అధ్యక్షులు జంగ కుమార్‌యాదవ్, మార్కెట్ డైరక్టర్ గనిపాక విజయ్, వంగపహాడ్ పీఏసీఎస్ చైర్మెన్ మేరుగు రాజేష్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు వనంరెడ్డి, రమేష్, కాలని అధ్యక్షుడు మల్లేశం, డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దొరల పాలన మాకొద్దు రాజయ్య పాలననే ముద్దు

నవతెలంగాణ-ధర్మసాగర్



దొరల పాలన మాకొద్దు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పాలనే మాకు ముద్దు అని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టే పద్మయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం మండల కేంద్రంలోదళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ,మౌనదీక్షలను మాది హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మైస ఉపేందర్ మాదిగ టీఎం హెచ్ డి (తెలంగాణ మాదిగ హక్కుల దండోరా)రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టే పద్మయ్య స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం లో మాదిగ లకు అసెంబ్లీ సీటు కేటాయించాలని మాదిగ ముద్దు బిడ్డ స్థానికులు డాక్టర్ తాడికొండ రాజయ్య కే టిక్కెట్ ఇవ్వాలని ప్రధాన రహదారులపై బైఠాయించి బైండ్ల దొరల పాలన అవసరం లేదని స్థానికుడైన మాదిగల ముద్దుబిడ్డ రాజయ్య పాలననే ముద్దు అని నినాదంతో ప్రధాన రోడ్ల వెంట బయటాయించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మండల కేంద్రంలోని రాజ్యాంగ నిర్మాత డా,బిఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు మాదిగ హక్కుల పరిరక్షణ సమితి,దళిత సంఘాల ఆధ్వర్యంలో ఎంహెచ్ పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మైస.ఉపేందర్ మాదిగ టీఎం హెచ్ డి (తెలంగాణ మాదిగ హక్కుల దండోరా)రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టే పద్మయ్య నాయకత్వంలో ఒక్కరోజు మౌనదీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా మైస.ఉపేందర్ మాదిగ కొట్టే పద్మయ్య మాట్లాడుతూ మాదిగల ముద్దుబిడ్డ తెలంగాణ రాష్ట్రం కొరకు ఎమ్మెల్యే పదవికి తణప్రాయంగా రాజీనామా చేసిన తాటికొండ.రాజయ్యకే బిఆర్ఎస్ ప్రభుత్వం స్టేషన్ ఘన్‌పూర్ అసెంబ్లీ సీటు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో మాదిగలకు పెద్దన్నగా నేనున్నానంటూ నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజల కష్టాలు తీరుస్తూ ప్రజల ఆశీర్వదంతో నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన రాజయ్యను కాదని జనాభా నిష్పత్తి ప్రకారం,రెండు శాతం లేని బైండ్ల కులానికి చెందిన కడియం.శ్రీహరికి అసెంబ్లీ సీటు కేటాయిస్తే ఊరుకునేది లేదని ఎమ్మెల్సీగా కొనసాగుతున్న కడియం శ్రీహరి ఉప ముఖ్యమంత్రిగా కొనసాగి ప్రస్తుతం ఎమ్మెల్సీగా కొనసాగుతూ ఐదు సంవత్సరాల కాలవ్యవధి ఉన్న స్వార్థ బుద్ధితో రాజయ్య టిక్కెట్ ను గుంజుకోవడం సరి అయినది కాదని అన్నారు. లేనిపక్షంలో ఇటీవల కాలంలో ఆయనకు మాదిగల సత్తా చూపిస్తామని హెచ్చరించారు.తాటికొండ.రాజయ్య కే మాదిగల మద్దతు ఉంటుందని తెలిపారు.అడదారిలో అసెంబ్లీ సీటు దక్కించుకున్న బైండ్ల కులానికి చెందిన కడియం.శ్రీహరిని ఓడించి మాదిగల సత్తా చూపిస్తామని తెలిపారు.బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముఖ్యమంత్రి కల్వకుంట చంద్రశేఖర్ పునరాలోచన చేసి స్టేషన్ ఘన్‌పూర్ అసెంబ్లీ సీటు తాటికొండ.రాజయ్య కు కేటాయించాలని ఎంహెచ్ పిఎస్,దళిత సంఘాలు ప్రజాసంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బొడ్డు ప్రతాప్,బాలస్వామి,సీక రవి,మంద ఆరోగ్యం,జోగు మొగిలి,కమలేష్ కురసపల్లి బాలస్వామి,జోజి తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉంది

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

జాతీయ దళిత సమ్మిట్ సదస్సు హైదరాబాదులోని బేగంపేట్ టూరిజం ప్లాజాలో రెండు రోజులుగా జరుగుతున్నాయి ఈ సదస్సుకు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మందసంత్ హాజరైనారు ఈ సందర్భంగా చివరి రోజైన ఆదివారం వారు మాట్లాడుతూ ఈ యొక్క జాతీయ స్థాయిలో దళితులపై జరుగుతున్న అత్యాచారాలు, దాడులు ,ఇండియన్ కాన్స్టిట్యూషన్ లో ఉన్న ఆర్టికల్ ప్రకారం దళితులు ఇప్పటికీ 76 సంవత్సరాల స్వతంత్ర చరిత్రలో అంధులుగానే మిగిలిపోయారని అన్నారు భారతదేశ రాజ్యాంగ నిర్ణయాల ప్రకారంగా షెడ్యూల్ క్యాస్ట్ ఎస్సీ, ఎస్టీ, లకు కావలసిన రావాల్సిన రిజర్వేషన్, తో పాటు దేశంలో రాష్ట్రంలో పూర్తిస్థాయిలో దళితుల అభివద్ధిని మరిచారు అన్నారు. కుల వివక్షత ,అంటరానితనం, మతోన్మాదం, కులాన్ని ముందు పెట్టి దళితులపై అనేక రకాలుగా నేరాలు జరుగుతున్న, కోర్టులలో అనేక ఫైల్స్ ఏమి చేయనిదళితులను దొంగలుగా చిత్రీకరిస్తూ అలాగే చట్టాన్ని ఆశ్రయించిన దళితులకు ఇప్పటి అనేక రకాల సమస్యలు పరిష్కారం కాకుండా పెండింగ్లో ఉన్న పరిస్థితులు కూడా ఉన్నాయి అందువల్ల ఈ యొక్క జాతీయ సదస్సులో అసలు దేశంలోనే ఇండియన్ కాన్స్టిట్యూషన్ ఎలా అమలవుతుందనే దానిమీద అన్ని రాష్ట్రాలకు సంబంధించిన దళిత సంఘాలు అంబేద్కర్ సంఘాలు పాల్గొన్నారు పూర్వకాలంలో ఉన్న మను ధర్మ శాస్త్రాన్ని తీసుకురావడం కోసం ప్రయత్నం చేస్తున్న తరుణంలో భారత దేశ రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం దళిత నేతలుగా, దళిత బిడ్డలుగా , సామాజిక వెనుకబడిన, తరగతులకు సంబంధించినమనపై ఎంతైనా ఉంది అని ఈ సదస్సులో నిర్ణయాలు చేయడం జరిగింది అన్నారు. ఈ యొక్క నిర్ణయాలని భవిష్యత్తులో అన్ని సంఘాల ను ఐక్యత పరిచి దళితులపై జరుగుతున్న ఐక్య కార్యాచరణలో,అనేక సమస్యలు పరిష్కారం కోసం ప్రయత్నం చేయాలని చెప్పడానికే ఈ జాతీయ సదస్సు పిలుపునిచ్చిందినిర్ణయించిందన్నారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ తొలగింపు

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట బస్టాండ్ సెంటర్ లో రోడ్డుకు అడ్డంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను ఆదివారం విద్యుత్ శాఖ అధికారులు తొలగించారు. శాయంపేట నుండి ఆత్మకూరు వరకు చేపడుతున్న రోడ్డు పనులు శాయంపేటలో గత కొంతకాలంగా నిలిచిపోయాయి. ఇటీవల పనులు ప్రారంభం కావడంతో ట్రాన్స్ఫార్మర్ మరొకచోట ఏర్పాటు చేయడానికి విద్యుత్ ఉన్నతాధికారులు స్థలాన్ని పరిశీలించి స్థానికులతో మాట్లాడి ఎలాంటి అభ్యంతరాలు లేకపోవడంతో మైలారం కు వెళ్లే రోడ్డు పక్కన ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ ఏఈ రాజ్ కుమార్ ను ఆదేశించారు. దీంతో ఏ ఈ రాజ్ కుమార్ ఆదివారం ట్రాన్స్ఫార్మర్ తొలగింపు పనులు చేపట్టారు. దీంతో ఉదయం 9 గంటల నుండి రాత్రి వరకు విద్యుత్ సరఫరా నిలిపివేసారు. ఎట్టకేలకు రోడ్డుకు అడ్డంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ తొలగింపుతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

శ్రీ వైష్ణవ సంఘ భవనం భూమి పూజకు బస్సుల్లో తరలిన శ్రీ వైష్ణవులు

నవతెలంగాణ-మట్టెవాడ



తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ నగరం లో బిసి కులాల ఆత్మ గౌరవ భవనాల నిర్మనంలో భాగంగా పిర్జాదిగూడలో ఆదివారం జరిగే తెలంగాణ చాత్తద శ్రీ వైష్ణవ సంఘ భవనం భూమి పూజకు వరంగల్ ఉమ్మడి జిల్లాల నుండి చాత్తాద వైష్ణవ సంగం ఆధ్వర్యంలో 10 బస్సులలో శ్రీ వైష్ణవ సంఘం నాయకులు పాత బీటు బజారు నుండి ఆదివారం బయలుదేరారు. వరంగల్ జిల్లా అధ్యక్షులు జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి వరయోగుల శ్రీనివాస స్వామిలు బస్సులకు జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ చాత్తద శ్రీవైష్ణవ రాష్ట్ర అధ్యక్షుడు అశ్వాపురం వేణుమాధవ్ ఆధ్వర్యంలో వైష్ణవ సంఘ నూతన భవన శంకుస్థాపన కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్ ముఖ్య అతిథిగా ఆ కార్యక్రమాన్ని ఉమ్మడి వరంగల్ జిల్లా 10 బస్సులలో 500 మంది బయలుదేరామని అన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జోను మహిళ ఉపద్యక్షులు నేరాడుకొమ్ము హరిత, జ్యోతి,రామానుజం జగదీశ్వర్, జిల్లా నాయకులు దాస్యం రవికుమార్, దాస్యం నారాయణస్వామి, దాస్యం నవీన్, దాస్యం శ్రీనివాస్, పుల్లకండం సత్యనారాయణ, దాశరథి ప్రభావతి, గోవిందం పద్మావతి,మెట్టుపల్లి శ్రీనివాస్,వనమముల పురుషోత్తం, నేరేడు కొమ్ము వేణు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కార్యాలయంలో ఈ నెల 30న జాబ్ మేళా

నవతెలంగాణ-సుబేదారి

ఉపాధి కార్యాలయంలో ఈ నెల 30న జాబ్ మేళానిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి యం. మల్లయ్య తెలిపారు.హనుమకొండ జిల్లా ,ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులకు ఈ నెల 30న వరంగల్ ములుగు రోడ్ ప్రభుత్వ ఐ.టి.ఐ క్యాంపస్ వద్ద నున్న జిల్లా ఉపాది కల్పన కార్యలయంలో జరిగే జాబ్ మేళా ను సద్వినియోగం చేసు కోవాలని ఉపాదికల్పన అదికారి యం. మల్లయ్య కోరారు. హెచ్ డి ఎఫ్ సి లైఫ్ ఇన్సూరెన్స్, రక్షణ సెక్యూరిటీ ఫోర్స్ లో దాదాపు 50 ఉద్యోగాల ఎంపికకు జాబ్ మేలా నిర్వహించబడును.అభ్యర్థుల వయసు 18 నుండి 40 సం. గల నిరుద్యోగ యువతి , యువకులు అర్హులు.హెచ్ డి ఎఫ్ సి లో పోర్ట్ లైన్ సేల్స్, ఏ ఎస్ ఎమ్ 10 పోస్టులకు డిగ్రీ చదివి ఉండాలి.రక్షణ పోర్స్ లో సెక్యూరిటీ గార్డ్, హౌస్ కీపింగ్, సూపర్ వైజర్ 40 పోస్టులకు ఎస్ ఎస్ సి ఉండాలి. అర్హత ఆసక్తి గల యువతి యువకులు విద్యార్హతల సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపిలతో జిల్లా ఉపాది కల్పన కార్యలయం, ప్రభుత్వ ఐ.టి.ఐ క్యాంపస్ ములుగు రోడ్ , వరంగల్ నందు 30న ఉదయం 11.00. జరుగు జాబ్ మేళాకు హాజరు కావలసిందిగా కోరారు.మరిన్ని వివరాలకు నెం. 9848895937 లో సంప్రదించలన్నారు.

సాహిత్య రంగంలో గద్దర్ లెజెండ్

గద్దర్ యాది సభలో ప్రొఫెసర్ ఖాసీం



నవతెలంగాణ-నర్సంపేట

భారత దేశ సాహిత్య రంగంలో ప్రజాయుద్ధ నౌక గద్దర్ లెజెండ్‌గా నిలిచిపోతారని ప్రొఫెసర్ ఖాసీం అన్నారు. ఆదివారం పట్టణంలోని సిటిజన్ క్లబ్ ఫంక్షన్ హాల్‌లో జనగాం కుమారస్వామి అధ్యక్షతన నిర్వహించిన గద్దర్ యాది సభలో ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ ఖాసీం ప్రసంగించారు. గద్దర్ తన 50 యేండ్ల జీవితమంతా పోరాటాలే ఊపిరిగా సాగాడన్నారు.తన సాహిత్యంతో విప్లవోద్యమాలకు ఊతం పలికాడన్నారు. సమసమాజ నిర్మాణం కోసం గద్దర్ తన ఆటా పాటలు, ప్రసంగాలతో జీవితాంతం పరితపించారని కొనియాడారు.గద్దర్ అందరి వాడని కార్మికులు, కర్షకులు, పీడితులు చివరకు పోలీసుల కోసం తన సాహిత్యంతో మేల్కొల్పాడన్నారు. అనేక మంది అసువులుబాసిన విప్లవ వీరుల కుటుంబాలకు గద్దర్ అండగా నిలిచాడన్నారు. తెలుగు సాహిత్య రంగాన్ని శ్రీశ్రీ తర్వాత గద్దర్ వన్నెతెచ్చారన్నారు. ప్రజలకు సరళమైన భాషా, యాసలో సాహిత్య రంగాన్ని బతికించిన మహాయోధుడన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా గద్దర్ ప్రతిపక్ష పాత్ర పోషించి ప్రజల పక్షాణ నిలిచి పోరాడినాడని తెలిపారు.అట్టడుగు వర్గాలు రాజ్యాధికారం చేజిక్కించుకుంటేనే సామాజిక మార్పు అనివార్యమౌతుందని గజ్జకట్టి పాటలతో చైతన్యాన్ని నింపిన విప్లవీరుడన్నారు.గద్దర్ జీవితం నేటి సమాజానికి మార్గదర్శంగా నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముందు పట్టణంలో కళాకారుల డప్పు వాయిద్యాలతో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా గద్దర్ సహచరుడు రాజనర్సింహా, నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి పుష్ప, గాయకుడు చుక్క రాంనర్సయ్య, యోచన, సీపీఐ నాయకులు అక్కపెల్లి రమేష్, ఎంఎస్‌పీ నియోజకవర్గ ఇన్‌చార్జి కళ్లెపెల్లి ప్రణయదీప్ తదితరులు పాల్గొన్నారు.

నేత్రదానంతో ఇద్దరి అంధులకు చూపు

నవతెలంగాణ-మట్టెవాడ

మనిషి చనిపోయిన వారి కన్నులను దానం చేయడం వల్ల ఇద్దరు చూపులేని వారికి చూపును ప్రసాదించడంతోపాటు ప్రపంచాన్ని చనిపోయిన వారి కన్నులు చూస్తూనే ఉంటాయని అందుకే నేత్రదానానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని తెలంగాణ అవయవ శరీర దాతల అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కోన్ రెడ్డి మల్లారెడ్డి అన్నారు.ఐబీఎం సాఫ్ట్వేర్ ఉద్యోగి వరంగల్ దేశాయిపేట్ రోడ్ నివాసి గాండ్ల సునీల్ కుమార్ 40, క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ మరణించాగ కుటుంబ సభ్యులు భార్య అనూష, సోదరి మమత, రాజేష్ లు సమాజ హితం కోరి నేత్రదానమునకు అంగీకరించగా,"తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ అధ్వర్యంలో "వరంగల్ ప్రాంతీయ నేత్ర వైద్యశాల సిబ్బంది ఎల్వీ ప్రసాద్ నేత్ర సేకరణ నిపుణులు లక్ష్మణ్ ద్వారా కార్నియా సేకరణ నేత్రదాత నుండి సేకరించారు. నేత్రదానంతో ఇద్దరి అందులకు చూపునిచ్చిన వారైనారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు మల్లారెడ్డి మాట్లాడుతూ నేత్రదానం మహాదానం ,ఇద్దరి అందులకు చూపునిచ్చేగొప్ప పుణ్యకార్యం . మరణానంతరం అందరం కూడా నేత్రదానం చేసి సమాజ రుణం తీర్చుకుందాం , నేత్రదానంపై అపోహలు వీడనాడి నేత్రదానమునకు ముందుకు రావాలని కోరినారు. ఎవరైనా అవయవ శరీర నేత్రదానాలు చేయదలిస్తే సెల్ నెంబర్ 879054 8706 ను సంప్రదించాలని కోరారు.

వాలీబాల్ క్రీడలలో 4వ స్థానంలో మైలారం టీం

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని మైలారం గ్రామ వాలిబాల్ టీం క్రీడాకారులు జిల్లా స్థాయి క్రీడా పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి నాలుగవ స్థానంలో నిలిచారు. హనుమకొండ, వరంగల్ జిల్లాల పరిధిలోని గ్రామాల క్రీడాకారులకు ఇషా ఫౌండేషన్ గ్రామోత్సవాలు ఆధ్వర్యంలో ధర్మసాగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో జిల్లా స్థాయి క్రీడా పోటీలను నిర్వహించారు. ఆదివారం జరిగిన పోటీలలో మొదటి స్థానంలో నీరుకుల్ల, రెండవ స్థానంలో తీగరాజుపల్లి, మూడో స్థానంలో వెంకటాపూర్, నాలుగవ స్థానంలో మైలారం టీం గెలుచుకుంది. ఇషా ఫౌండేషన్ సభ్యులు క్రీడాకారులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. క్రీడాకారులను స్థానిక సర్పంచ్ అరికిళ్ళ ప్రసాద్ అభినందించారు.

శ్లోకపఠనంలో విజ్ఞాన భారతి విద్యార్థులకు బహుమతులు

నవతెలంగాణ-కాశిబుగ్గ

శివానంద సద్గురు కల్చరల్ ట్రస్ట్ భగవద్గీత శ్లోక పఠనంలో కాశిబుగ్గకు చెందిన శ్రీసాయి విజ్ఞాన భారతి హైస్కూల్ విద్యార్థులు బహుమతులు పొందారు. ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ సామల శశిధర్ రెడ్డి మాట్లాడుతూ ములుగు రోడ్డు లోని శివానంద సద్గురు కల్చరల్ ట్రస్ట్ ఆశ్రమంలో ఆదివారం జరిగిన శ్లోకాల పఠనం పోటీలలో విజ్ఞాన భారతి హైస్కూల్ కు చెందిన విద్యార్థులు హన్విక్ కార్తికేయ దత్త, సాద్విన్ కార్తికేయ దత్తలు 11శ్లోకాలను పఠించి బహుమతులు గెలుపొందినట్లు తెలిపారు. పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ఆశ్రమ మేనేజింగ్ ట్రస్ట్ త్రిపురనేని గోపీచంద్, ట్రస్ట్ సభ్యుడు శ్రీ సాయి ఆదినారాయణ ల చేతుల మీదుగా బహుమతులు పొందినట్లు తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు ఇతర రంగాల్లో రాణించే విధంగా తాము ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బహుమతులు పొందిన విద్యార్థులను శశిధర్ రెడ్డి తో పాటు పాఠశాల డైరెక్టర్ ముస్కు రోజా రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం

నవతెలంగాణ- నెక్కొండ



నెక్కొండ మండలం అలంకనిపేట గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాంపెల్లి శ్రవణ్ అధ్యక్షతన యూత్ కాంగ్రెస్ డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, జిల్లా యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్ హాజరై మాట్లాడుతూ బీఆర్ఎస్ చేసిన దొంగ హామీలను వోట్ బ్యాంక్ రాజకీయాలను ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు. అధికార పార్టీ నాయకులు అధికార దాహంతో రోజు రోజుకీ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. సామాన్య ప్రజల ఆర్థిక బలహీనతల్ని ఆసరాగా చేసుకొని సంక్షేమ పథకాల పేరుతో బ్లాక్మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్న నాయకులకి బుద్ధి చెప్పడానికి ప్రజలు,యువత సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు సాయికష్ణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రావుల మహిపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సింగం ప్రశాంత్, సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ ఎడ్ల కిష్టయ్య, బ్లాక్ కాంగ్రెస్ ఉపాద్యక్షులు సముద్రాల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఎల్ఓలకు ఎన్నికల సామాగ్రి పంపిణీ

నవతెలంగాణ- నెక్కొండ

18 సంవత్సరాల నిండిన యువతి యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని డిప్యూటీ తహసిల్దార్ రవి అన్నారు. నెక్కొండలోని ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రంలోని బిఎల్వోలకు ఆదివారం పోలింగ్ కిట్లను ఆర్ఐ నరేందర్ తో కలిసి వారికి అందించారు. ఓటర్ నమోదులో యువతను చైతన్యం చేయడంతో పాటు సవరణలు, మార్పులు, చేర్పులను వేగవంతం చేయాలన్నారు. ఆన్లైన్లో నమోదు చేసుకోవడంతో పాటు అందుబాటులో ఉన్న ఓటర్ నమోదు సవరణ కేంద్రాలను సంప్రదించాలన్నారు.

కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాను జయప్రదం చేయండి

సీపీఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాశ్



నవతెలంగాణ-జనగామ

జనగామ పట్టణంలో మూడో విడత ఇందిరమ్మ లబ్ధిదారులకు వెంటనే ఇండ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నేడు (సోమవారం) సీపీఎం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిర్వహించు ధర్నాను జయప్రదం చేయాలని ఆ పార్టీ జన గామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ పిలుపు నిచ్చారు. ఆదివారం స్థానిక సీపీఎం జనగామ పట్టణ కార్యాలయంలో జనగామ పట్టణ కమిటీ సమావేశం కళ్యాణంలింగం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో జోగు ప్రకాష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో జరిగే ధర్నాకు ఉదయం 10 గంటలకు కలెక్టర్ కార్యాలయం వద్దకు మూడో విడత ఇందిరమ్మ లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. నిరు పేదలందరికీ నిలబట్టాలి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నేడు నిర్వహించు కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, ఎండి అజారుద్దీన్, బాల్నె వెంకట మల్లయ్య, పల్లెర్ల లలిత, పందిళ్ళ కళ్యాణి, బోట్ల శ్రావణ్, మంగ బీరయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-గూడూరు

మండల కేంద్రంలోని చంద్రుగూడెం ప్రాంతంలో సిరి ఫంక్షన్ హాల్లో నూతన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు వేం వెంకటకృష్ణారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సంపత్‌రావు, మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్, గుండెంగా ఎంపీటీసీ బోడ కిషన్, మండల నాయకులు చీదురు వెంకన్న, కటార్‌సింగ్, రహీం పాల్గొన్నారు.

స్వయం శక్తితో ఎదగడం అభినందనీయం

మాజీ ఉపసర్పంచ్ ఆకుల వెంకన్న



నవతెలంగాణ-నెల్లికుదురు

యువత స్వయం శక్తితో ఆర్థికంగా ఎదగడం అభినందనీయమని నెల్లికుదురు గ్రామ మాజీ ఉప సర్పంచ్ ఆకుల వెంకన్న అన్నారు. మండల కేంద్రంలో కిరాణం జనరల్ స్టోర్ షాపును శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడుమార్గంలో నడవకుండా సన్మార్గంలో నడిచేందుకు కృషి చేయాలన్నారు. యువత ఎంతో కష్టపడి చదివి ఉద్యోగాలు రాక ఇబ్బందులు పడుతున్నారని అలా కాకుండా ఏదో ఒక మంచి మార్గం ఎంచుకొని కిరాణం షాపులు నడిపించుకోవడం సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు బత్తిని అనిత మల్లయ్య, షేర్ మురళి, కోలా సోమయ్య, కోలా ఉప్పలయ్య గుండాగాని రమేష్, వెంకన్న, గుండ్ల అనిల్, కొండ ఐలయ్య, ప్రోపరేటర్ ఇండ్ల అనిల్ పాల్గొన్నారు.

మంత్రి దయాకర్ రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని మల్లంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మేరుగు వెంకన్న, గరువందుల వెంకన్న, రాపాక భాస్కర్, పూజరి వెంకన్న, మాడిశెట్టి సతీష్, కోరుకొప్పుల ఐలయ్య, రాపాక సమ్మయ్య, తంగళ్లపెల్లి దామోదర్‌లు ఆదివారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి దయాకర్ రావు మాట్లాడుతూ పార్టీలో చేరిన నాయకులను, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అందేలా సహకారం అందిస్తానని తెలిపారు. పార్టీ పటిష్టతకు,అభివృద్ధికి, ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. రాబోయే ఎన్నికలో బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పోశాల వెంకన్న తదితరులు ఉన్నారు.

శ్రీ బీరప్ప దేవునికి పసరుపిల్ల ఉత్సవం



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల కేంద్రంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో శ్రావణ ఆదివారం పురస్కరించుకుని కురుమ కులస్తుల దైవమైన శ్రీ బీరప్ప దేవుడికి పసరుపిల్ల ఉత్సవం నిర్వహించారు. కుల పెద్ద కేమిడి శ్రీశైలం ఇంటి నుంచి నైవేద్యం, బోనం డోలు వ్యాదాలు ఊరేగింపుగా బీరప్ప దేవాలయం చేరుకున్నారు. ఒగ్గు పూజలు బండి వీరస్వామి, మల్లేశం, ప్రవీణ్, మహంకాళి బీరప్ప,బుగ్గ పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ దేవతలు పంగిడి మైసమ్మ, దుర్గమ్మ, కట్టమైసమ్మ దేవాలయాల వద్ద యాటలను బలిచ్చి మొక్కులు సమర్పించారు. నైవేద్యం బోట్టును కులస్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కురుమ కులస్తులు కర్రె వీరయ్య, సత్యనారాయణ, యాదగిరి, వీరసాయిమల్లయ్య, గట్టయ్య, ఎంపిటిసి భిక్షపతి, ఉపసర్పంచ్ కవిత వెంకటేష్, వార్డు సభ్యులు శ్రీనివాస్, రాములు, మల్లయ్య పిఏసిఎస్ చైర్మన్ శ్రీశైలం, మల్లేశం, సాయి మల్లయ్య, ఉప్పలయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అమిత్ షా సభకు ప్రభాస్ నాయక్ ఆధ్వర్యంలో తరలింపు

నవతెలంగాణ-నర్సింహులపేట

తెలంగాణలో ఎన్నికల సమర భేరి మోగించేందుకు భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సన్నద్ధమైంది.ఆదివారం బిజెపి అగ్రనేత, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఖమ్మంలో నిర్వహించే బహిరంగ సభకు డోర్నకల్ నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ మండలాలలో కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 50 బస్సులు నుండి భారీగా కార్యకర్తలను తరలింపు చేశారు. నర్సింహులపేట, దంతాలపల్లి, చిన్న గూడూర్, కురవి, మరిపెడ, సిరోలు, డోర్నకల్ మండలాల నుండి కమలం జెండా రెపరెపలాడింది. డోర్నకల్ నియోజకవర్గ నాయకులు, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బానోత్ ప్రభాస్ నాయక్ ఆధ్వర్యంలో సుమారు 25 కార్లు, 35 ఆటోల ద్వారా కార్యకర్తలను తరలించినట్లు ఆయన తెలిపారు. సుమారుగా 2000 మంది కార్యకర్తలను డోర్నకల్ నియోజకవర్గం నుండి భారీగా కార్యకర్తలను తరలించినట్లు ఆయన పేర్కొన్నారు. రైతులకు భరోసా ఇచ్చేలా అమిత్ షా సభ ఉంటుందని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో తెలంగాణ, డోర్నకల్‌లో బిజెపి జెండా ఎగరవేయడం ఖాయమని ఆయన పేర్కొన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే రైతుల కోసం అమలు చేయనున్న పథకాలను అమిత్ షా ప్రకటిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వద్దిరాజు రామచంద్రరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్, డోర్నకల్ అసెంబ్లీ కన్వీనర్ పూర్ణచందర్ రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు కొనతం పెంటయ్య, వివిధ మండలాల అధ్యక్షులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దేవరాజ్‌గౌడ్ ఆధ్వర్యంలో...

నవతెలంగాణ-ఇనుగుర్తి

ఖమ్మం జిల్లాలో బీజేపీ నిర్వహించే రైతు గోస బీజేపీ భరోసా కార్యక్రమానికి కేంద్ర హెూం శాఖ మంత్రి శ్రీ అమిత్ షా భారీ బహిరంగ సభ సందర్భంగా ఇనుగుర్తి మండలంలోని చిన్ననాగారం, చెట్ల ముప్పారం, కోమటిపల్లి, లాలు తండా తదితర గ్రామాల నుండి బీజేపి నాయకులు, ప్రజలు భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కిషన్ రెడ్డి పిలుపు మేరకు భారీగా బయలుదేరారు. ఇనుగుర్తి మండలం అధ్యక్షులు పంజాల దేవరాజ్ గౌడ్ మాట్లాడుతూ బహిరంగ సభకు ఇనుగుర్తి మండలం నుంచి దాదాపు 12 బస్సులలో 1000 మంది సభకు తరలివస్తున్నారని, కుటుంబ అవినీతి పాలన అంతం బీజేపీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఖాన్సాని ప్రభాకర్ రెడ్డి, కార్యదర్శి పోలేపల్లి వెంకటేశ్వర్లు. బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు రాగుల రాజేష్, గణేష్, సీనియర్ నాయకులు ముఖేందర్ రెడ్డి, బాలు, విష్ణు, సురేష్, బాబు, గ్రామ బూతు అధ్యక్షులు నాయకులు, యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

హుస్సేన్ నాయక్ ఆధ్వర్యంలో....

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని వివిధ గ్రామాల్లో నుంచి ఖమ్మం నిర్వహిస్తున్న రైతు భరోసా బిజెపి భరోసా అమిత్ షా సభకు ఆదివారం భారీగా తరలి వెళ్లినట్లు మండల అధ్యక్షుడు చందు రాజ్ కుమార్ యాదవ్ తెలిపారు.ఆదివారం మండలంలోని రావిరాల మునిగల వీడు గ్రామాలతో పాటు వివిధ గ్రామాలలో 30 బస్సులలో సుమారు 1000 మంది పైగా బిజెపి గ్రీన్ అమౌంట్ రాష్ట్ర అధ్యక్షుడు హుస్సేన్ నాయక్ ఆధ్వర్యంలో తరలి వెళ్లినట్లు తెలిపారు. కేసీఆర్ అన్ని మోసభత వాగ్దానాలు చేశాడు తప్ప అమలు చేయడం లేదని అన్నారు. ప్రజలను మాయమాటలతో నమ్మిస్తున్నాడని ప్రజల అభివృద్ధి కోసం చేసింది ఏమీ లేదని అన్నారు. కెసిఆర్‌ను గద్దెదించడం ఖాయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాళ్లపెల్లి వాసు, గోపగాని శ్రీనివాస్, కొప్పు లక్ష్మణ్, మల్లేష్, గుగులోతు సుందర్ నిత్య దేవుడు రాజు ప్రతాప్, బొల్లపల్లి రఘు, శ్రీకాంత్, కోటగిరి మురళి, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ గుడి నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం స్టేషన్ పెద్దాయి చెరువు కట్టపై గంగపుత్రుల కులదైవం గంగమ్మ తల్లి గుడి నిర్మాణానికి ఆదివారం సర్పంచ్ బట్టు శ్రీను, ఉప సర్పంచ్ ముత్యాల నాగమణి శివకుమార్ శంకుస్థాపన చేశారు. ఈ గుడి నిర్మాణాన్ని పూర్తిగా సర్పంచ్ బట్టు శ్రీను తన సొంత ఖర్చులతో నిర్మించి గంగపుత్ర సంఘానికి అప్పగించనున్నట్లు సంఘం బాధ్యులు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ బట్టు శ్రీను, ఉపసర్పంచ్ ముత్యాల నాగమణిశివకుమార్‌లను గంగపుత్ర సంఘం నాయకులు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం కేసముద్రం స్టేషన్ గౌరవ సలహాదారు ఇండ్ల ఐలయ్య, అధ్యక్షుడు సందిరి రాజయ్య, కార్యదర్శి పిల్లి రమేష్, ఉపాధ్యక్షుడు ఇండ్ల వెంకన్న, కోశాధికారి ఎర్రబోయిన రామచందర్, సహాయ కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, సందిరి శివ, నగేష్, రాంబాబు, ఈశ్వర్, రవి, శంకర్, పూస అశోక్, వడ్డెబోయిన శ్రీను, మద్దెర్ల బిక్షపతి, చెవుల రవి, ఎర్రబోయిన సంతోష్, కుర్న నగేష్, దేశబోయిన నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు విరాళం

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని వడిచర్ల గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కొరకు రేగు యాదగిరి (రిపోర్టర్) వారి గొప్ప మనసుతో స్వచ్ఛందంగా 10,000 రూపాయలు విరాళంను నిర్మాణ కమిటీ సభ్యులకు ఆదివారం అందజేశారు. అదే విధంగా బీఆర్ఎస్ గ్రామ వడిచర్ల యూత్ అధ్యక్షుడు గండి సుకేష్ కమిటీకి పదివేల రూపాయల విరాళం కమిటీ సభ్యులకు అందజేశారు. కమిటీ సభ్యులు యాదగిరి, సుకేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

తెలంగాణలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొద్దాం : పృథ్వీరాజ్

నవతెలంగాణ-ఇనుగుర్తి

రాహుల్ గాంధీ వరంగల్ సభలో ప్రకటించిన రైతు డిక్లరేషన్ ప్రియాంక గాంధీ ప్రకటించిన యూత్ డిక్లరేషన్ నిన్న చేవెళ్ల సభలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున కర్గే ప్రకటించిన ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్‌తో తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకి ఓటమి తప్పదని ఇనుగుర్తి మండల యూత్ నాయకులు కొయ్యడి పృథ్వీరాజ్ అన్నారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కాంగ్రెస్ ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందని, ప్రజలందరూ కాంగ్రెస్‌కు ఓటు వేసి తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకోవాలన్నారు. కెసిఆర్ ఎన్నో హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చాడని రాష్ట్రాన్ని అన్ని రంగాలలో దివాలాతీయించడం జరిగిందని, ఇప్పటికైనా ప్రజలు కెసిఆర్ మాయ మాటలు నమ్మొద్దని రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలను అధికారంలోకి తీసుకురావాలన్నారు.

నల్లబెల్లం పట్టివేత



నవతెలంగాణ-బయ్యారం

కారులో అక్రమంగా తరలిస్తున్న నల్ల బెల్లం పట్టుకుని కారు స్వాధీన పరుచుకున్నట్లు సిఐ బాబురావు తెలిపారు. ఆదివారం మండలంలో పోలీస్ సిబ్బంది సంయుక్తంగా వాహనాల తనిఖీ చేస్తుండగా కారులో బెల్లం, పట్టికను, గుడుంబా తయారీ చేయుట గురించి అవసరమైన వారికి అమ్మొచ్చనే ఉద్దేశ్యంతో అక్రమంగా తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని, కారును సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. ఇలా బెల్లం, పట్టిక అక్రమముగా ఎవరైనా తరలిస్తే వారి పై చట్టరిత్యా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మండలంలోని జగ్నాతండాకు చెందిన గుగులోత్ సుమన్ పై కేసు నమోదు చేసి, కారులో తరలిస్తున్న బెల్లం 160 కేజీలు, పట్టిక 1 కేజీ స్వాధీన పరుచుకున్నట్లు తెలిపారు.

కుటుంబరహిత పాలన కొరకు ప్రజలు చూస్తున్నారు

ఉద్యమ కారులను విస్మరించి ద్రోహులను పెట్టుకున్నారు

ప్రజలకు బీజేపీ పార్టీపై విశ్వాసం పెరిగింది - ఎమ్మెల్యే ఈటెల రాజేందర్

నవతెలంగాణ-నర్సింహులపేట

స్వచ్ఛమైన కుటుంబరహిత పాలన కోసం తెలంగాణ ప్రజానీకం చూస్తున్నారని మాజీ మంత్రి, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందని రానున్న ఎన్నికల్లో సీఎం కేసీఆర్ కు ఓటమి తప్పదని హెచ్చరించారు.ఆదివారం మహబూబాబాద్ జిల్లాలోని నర్సింహులపేట మండలం పెద్దనాగారం స్టేజీ ఓ వేదికల మందిరంలో పరకాల నియోజకవర్గానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన సుమారు వెయ్యి మంది డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ ఆధ్వర్యంలో బీజేపీలో చేరగా పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల ప్రకటించిన ఎమ్మెల్యే అభ్యర్థుల ప్రకటనలో సీఎం కేసీఆర్ కేవలం 17 మందికి మాత్రమే బీసీలకు అవకాశం కల్పించారని బీసీల పట్ల వారికున్న కపట ప్రేమ ఏపాటిదో అర్థమైందన్నారు.దేశంలోని బీజేపీ పాలిత18 రాష్ట్రాల్లో అధికారంలో ఉందని మోడీ సారథ్యంలో మరోమారు ప్రభుత్వం ఏర్పాటు కానుందన్నారు.తెలంగాణ ప్రజలు బిజెపి పార్టీపై విశ్వాసం పెంచుకున్నారని, ప్రధాని మోడీ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీజేపీ వైపు మొగ్గుచూపుతున్నారని అన్నారు.రాబోయేది బిజెపి పార్టీయేనని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగురు భిక్షపతి, ప్రముఖ డాక్టర్ పగడాల కాళీప్రసాద్ రావు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జయంతి లాల్, హనుమకొండ జిల్లా ఇన్చార్జి మురళీధర్, జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సదానందం, జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్,జిల్లా కోశాధికారి పగడాల రాజ్ కుమార్, రాజయ్య యాదవ్, దుబాస్ వెంకటరెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దివాకర్, ఎస్ఆర్ఎస్పి మాజీ చైర్మన్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ సహకారం

నవతెలంగాణ - కాటారం

నిరుపేద ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని కాంగ్రెస్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు దండు రమేష్ పేర్కొన్నారు. ఆదివారం కాటారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ శనివారం చేవెళ్ల లో జరిగిన ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఎస్సీ ఎస్టీలకు ఇచ్చిన హామీల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి, పాలాభిషేకం చేసి స్వీట్లు పంచిపెట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే దళితులకు, గిరిజనులకు న్యాయం జరుగుతుందని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పాలనలో దళితుల గిరిజనుల ధన, మాన, ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌లో మల్లికార్జున ఖర్గే హామీలతో దళితులకు భూములపై హక్కులు, సొంత గహాలు, ఆర్థిక స్వావలంబనకు 12 లక్షల సహాయాలు, జనాభా ప్రకారం రిజర్వేషన్ల పెంపు, తదితర అంశాలను గుర్తు చేశారు. కాటారం, మల్హర్‌రావు ఎంపీపీలు పంతకాని సమ్మయ్య, మల్హార్ ఎంపీపీ మలహర్‌రావు, జెడ్పీటీసీ గుడాల అరుణ, సర్పంచులు దేవేందర్ రెడ్డి, రమేష్ రెడ్డి, అశోక్, రమేష్, ఎంపీటీసీలు రవీందర్రావు, కో ఆప్షన్ మెంబర్ అజిత్ చీమల సందీప్, కుంభం స్వప్న, కుంభం రమేష్ రెడ్డి, సమ్మిరెడ్డి, రాహుల్ ,శ్రీహరి రాజు ,ప్రభాకర్, మొగిలి కోటి లచ్చిరెడ్డి, సదయ్య, రమేష్ ఎస్సీ సెల్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరం నూతన మండల ఏర్పాటు జరగకపోతే యుద్ధమే

నవతెలంగాణ-మహాదేవపూర్

కాళేశ్వరం నూతన మండల ఏర్పాటు చేయాలని గత నెలలో అఖిలపక్షం అధ్వర్యంలో ఇరవై రోజులు నిరసన కార్యక్రమం తెలపామని, వెంటనే మండల ఏర్పాటు చేయకుంటే యుద్ధమేనని కాళేశ్వరం నూతన మండల సాధన కమిటీకన్వీనర్ లేతకారి రాజబాబు ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. అఖిల పక్షం అధ్వర్యంలో చుట్టుపక్కల గ్రామాల ప్రజల మద్దతుతో నిరసన కార్యక్రమాలు తెలిపితేబ నేడు కాటారం రెవెన్యూ డివిజన్ ఏర్పాటు పక్రియ ప్రారభించారన్నారు. అలాగే ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ కాళేశ్వరం నూతన మండలం ఏర్పాటు చేయాలని కోరారు. బోర్ల గూడెం,గుంజపడకు మాత్రమే మండలాలు ఏర్పాటు పక్రియా చేయడం బాధాకరం అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు, జోన్ ఏర్పాటు చేసి రాజకీయ లబ్ధిపొంది కాళేశ్వరం గ్రామాన్ని విస్మరిం చడం బాధాకరం అన్నారు. కాళేశ్వరం నూతన మండల ఏర్పాటుకు అధికార పార్టీ ప్రజా ప్రతినిదులు, పతిపక్ష నాయకులు, కులసంఘాల నాయకులు కలిసి పోరాటం చేసి సాధించుకోవాలని అన్నారు. లేదంటే మరో ఉద్యమానికి తెరలేపుతామని, పాలకులు అలసత్వం ప్రదర్శిస్తే అధికార పార్టీ నాయకుల ఇల్లు ముట్టడిస్తామని హెచ్చరించారు.



ప్రభుత్వ కార్యాలయాలు ఏవీ ? : కాంగ్రెస్

నవతెలంగాణ-పలిమెల

పలిమెల మండలం ఏర్పాటు చేసి ఆరేడేండ్లు గడుస్తున్నా ఇంతవ రకు ఒక్క ప్రభుత్వ కార్యాలయం ఏర్పాటు చేయ లేదని, ఆ దిశగా ఎందుకు ముందుకు సాగడం లేని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుండెబోయిన చిన్నన్న ఆదివారం ఒక ప్రకటనలో అన్నారు. పలిమెల మండల ప్రజల అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతు న్నారని, కార్యాలయాలు తెచ్చే బాధ్యత జెడ్పీ చైర్మన్లకు, గ్రామపంచాయతీ ఏర్పాటు చేయాలని అనేక రోజులుగా విన్నవిస్తున్నా పట్టించుకోవట్లేద న్నారు. రెవెన్యూ డివిజన్ కావడానికి మూడు రోజుల్లో ఎలాంటి సర్వేలు చేయకుండా ఎలాంటి అనుకూలత చూడకుండా ఎలా ఇస్తారని, గతంలో శ్రీధర్ బాబు 2022లో అనేక సార్లు ప్రభుత్వానికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే డివిజన్ ఏర్పాటు చేశారన్నారు. కానీ, పలిమెల మండలాన్ని అభివృద్ధి ఎందుకు చేయడం లేదన్నారు. మూడు నెలల్లో మండలంలో ప్రభుత్వ ఆఫీసు, హాస్పిటల్, స్కూల్లు కట్టి నిరూపిచుకోవాలన్నారు.

ఖమ్మం సభకు భారీగా తరలిన నాయకులు

జెండా ఊపి ప్రారంభించిన ఉత్తర్ ప్రదేశ్ ఎమ్మెల్యే సంజీవ్ అగర్వాల్

నవతెలంగాణ-మట్టేవాడ



ఖమ్మం వేదికగా బీజేపీ తలపెట్టిన రైతు గోస - బీజేపీ భరోసా రైతు సభకు వరంగల్ తూర్పు నుంచి పార్టీ శ్రేణులు ఆదివారం వేలాదిగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఉత్తర్ ప్రదేశ్ బరేలి కంటోన్మెంట్ ఎమ్మెల్యే సంజీవ్ అగర్వాల్ జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు, ఎర్రబెల్లి ప్రదీప్ రావు, తూర్పు నాయకులు గంట రవికుమార్, వన్నాల వెంకటరమణ ఆధ్వర్యంలో వేలాదిగా బయలు దేరారు. దేశ ప్రధాని మోడీ పాలనలో రైతులకు కార్మికులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టాడని అన్నారు. ఎన్నో ఏళ్లుగా మూతపడిన రామగుండం ఎరువుల కర్మాగారాన్ని పునరుద్ధరణ చేసారని అన్నారు. హైదరాబాద్ కేంద్రంగా తృణధాన్యాల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, ఉద్యాన విశ్వవిద్యాలయం పరిశోధన, అభివద్ధికోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు ఇచ్చిందని తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వడం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఫసల్ భీమా యోజన పథకం పకడ్బందీగా నిర్వహిస్తున్నా కెసిఆర్ ప్రభుత్వం అమలు చేయకపోవడం వల్లే రైతులు నష్టపోయారని అన్నారు. తెలంగాణలో కెసిఆర్ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపడానికి ఖమ్మం వేదికగా జరగనున్న అమిత్ షా సభతో శాంఖరావం పూరించాలని పిలుపునిచ్చారు.

వరంగల్ తూర్పు నియోజకవర్గం ఇన్చార్జిగా వచ్చిన ఉత్తర ప్రదేశ్ బరేలి కంటోన్మెంట్ ఎమ్మెల్యే సంజీవ్ అగర్వాల్ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదాసు రాజు ఇంటికి ఆటోలో తేనేటి విందుకు వెళ్లారు. దళిత కుటుంబాల వారితో 39వ డివిజన్‌లో ఎస్సీ కాలనీలో ఇల్లు ఇల్లు తిరిగి ప్రచారం చేయడంతో పాటు కెసిఆర్ దళితులను మోసం చేసిన తీరును వివరించారు. సీఎం కేసీఆర్ డబుల్ బెడ్ రూము ఇల్లు కట్టిస్తానని, దళితులకు మూడు ఎకరాల భూమి, తదితర ఎన్నికల హామీలు అన్ని విస్మరించాడని అన్నారు. వరంగల్ తూర్పు లో భారతీయ బీజేపీ జెండా ఎగురవేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పు కన్వీనర్ పొట్టి శ్రీనివాస్ గుప్తా, డాక్టర్ వన్నాల వెంకటరమణ, జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల కిరణ్, పట్ల సాగర్ ,అరుణ, స్థానిక మహిళలు భాజాపా కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కాజీపేట



కాజీపేట మండలం 45వ డివిజన్ పరిధిలోని బీజేపీ కార్యకర్తలు ఆదివారం ఖమ్మం లో జరగబోయే అమిత్ షా సభకు భారీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాకుల రవీందర్, 45వ డివిజన్ బీజేపీ అధ్యక్షులు చెన్నబోయిన శివకుమార్, నాయకులు రామకృష్ణ, శివ, సతీష్, యాదగిరి, రాజు, నాగరాజు, శ్యామ్, రవీందర్, శ్రీకాంత్, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు పంట నష్ట పరిహారం చెల్లించాలి

బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కుడికాల శ్రీధర్

నవతెలంగాణ-పర్వతగిరి

ఈ ఏడాది ఏప్రిల్ లో కురిసిన అకాల భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలకు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎకరాకు పది వేలు నష్ట పరిహారం అందిస్తామని చెప్పి నెలలు గడుస్తున్నా ఇప్పటికీ వరకు చెల్లించడంలో తీరని జాప్యం చేస్తోందని ప్రభుత్వం స్పందించి వెంటనే రైతులకు పరిహారం చెల్లించాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కుడికాల శ్రీధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలం లోని చింత నెక్కొండలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పది రోజుల్లో పరిహారం చెల్లించి తీరుతామని చెప్పిన సి ఎం కేసీఆర్ నేటి వరకు కూడా ఊసే ఎత్తకుండా ఉండటం లో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. కురిసిన అకాల వర్షాలతో మొక్కజొన్న పంటలు చేతికొచ్చే సమయంలో ప్రకతి వైపరీత్యాల వల్ల పూర్తిగా దెబ్బతిన్నాయని దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ఇచ్చిన మాట ప్రకారం రైతులకు వెంటనే పరిహారం చెల్లించాలని కోరారు. ఆయనతో పాటు మండల ప్రధాన కార్యదర్శి బత్తిని దేవేందర్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.